లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్సు,
బెంగుళూరు 2.

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

పుట్టుట 47 సంవత్సరం 262

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సోమవారం 16-1-1961 | xxx | THE ANDHRA PATRIKA - MADRAS | 6 పుటలు 7 నయాపైసలు

2 GOOD LIFCO BOOKS!
లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఆంగ్లేష్-ఆంగ్లీష్-తెలుగు)
• 628 పేజీలు
• దర రు. 3.50
• పోస్టుద్వారా రు. 4.65
లిఫ్‌కో, ఆంగ్ల స్వబోధిని (తెలుగులో)
• 504 పేజీలు
• దర రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.00
LIFCO, Madras-17: Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానవర్గంలో కొందరి ప్రతికూల్యం

తన అభ్యర్థనపై ఇంకా నిర్ణయం జరగలేదని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16 : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ వ్యవహారం, ఇంకా కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆలోచనలో ఉన్నదని, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఇవాళ ఢిల్లీనుంచి విమానంలో తిరిగి రాగానే చెప్పారు. పార్లమెంటరీబోర్డు వచ్చేనెల మొదటివారంలో గాని రెండవవారంలోగాని సమావేశమై మంత్రివర్గ విస్తరణ విషయమై చర్చించి ఒకనిర్ణయానికి వస్తుంది.

ఇది ఇలా ఉండగా, ఎలాగూ ఎన్నికలు వస్తున్నాయి గాబట్టి ఇంతలో మంత్రివర్గ విస్తరణ అనవసరమని కాంగ్రెస్ అధిష్ఠానవర్గంలో కొందరు చెబుతున్నట్లు తెలిసింది. పనిభారం ఎక్కువగా ఉంది గాబట్టి, మంత్రివర్గ విస్తరణ ఇప్పుడే జరగాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

ఢిల్లీలో ఉండగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డిని, దేశీయాంగ మంత్రి పండిట్ పంత్‌ను, కలుసుకుని మంత్రివర్గ విస్తరణ సంగతి వారితో చర్చించారు. మంత్రివర్గంలో శ్రీ ఎ. సి., శ్రీ పళ్ళంరాజుల స్థానాలను భర్తీ చేయడానికి, కొత్తగా మరో ఇరువురిని నియమించడానికి అనుమతించ వలసిందిగా శ్రీ సంజీవయ్య అర్థించారు. తన అభ్యర్థనకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం, అవును, కాదు, అని ఏ జవాబు చెప్పలేదని ఇంకా ఆలోచిస్తున్నారని ముఖ్య మంత్రి చెప్పారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో ఆంధ్ర, మైసూర్ ఉత్తర ప్రదేశ్‌లకు ఒకేసూత్రం వర్తించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అభిప్రాయ పడుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రివర్గ విస్తరణ జరిగేట్లయితే, ప్రత్యర్థులలోనుంచి ఇద్దరిని ముఖ్యమంత్రి తీసుకోవలసి ఉంటుందని అయితే, ప్రత్యర్థులు రెండు మంత్రిపదవులతో తృప్తిపడేట్టుగా లేరని, ముఖ్యమంత్రికి సన్నిహితులైన వారు చెబుతున్నారు.

ఐక్య సంఘటనలో, మంత్రివర్గ విస్తరణ కావాలని కొందరు, వద్దని కొందరు, ద్వివిధాభిప్రాయాలు కలిగి ఉన్నారు.

'ఇందుగలడందు లేడను సందేహము వలదు'

హైదరాబాదు, జనవరి 15 :- రాజకీయవాది 'సర్వోపగతుడు' అనీ, 'ఇందుగలడందు లేడను సందేహము వలదు'నీ శ్రీ చేటి పట్ట పట్టాభి రామస్వామి అయ్యర్ అన్నారు.

దేవదర్మాదాయాలవినియోగం గురించి పరిశీలన జరుపుతున్న సంఘానికి అధ్యక్షుడయిన శ్రీ రామస్వామి అయ్యర్, దేవాలయాలు, తదితర మతసంస్థలనిర్వహణలోకూడా రాజకీయవాదుల ప్రమేయం ఉంటున్నట్లు తమ విచారణలో వెల్లడి అయిందని ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

ఆ సందర్భంలోనే ఆయన పైవిధంగా చమత్కరించారు. పరిస్థితులను ఈవిధంగా ఉండనివ్వరాదనీ, పవిత్రస్థలాలకు రాజకీయవాదులను దూరంగా ఉంచాలనీ ఆయన అన్నారు.

కృష్ణా గోదావరి జలాల పంపిణీ

హైదరాబాదులో కేంద్రమంత్రులకు, ఆంధ్రమంత్రులకు చర్చలు ప్రారంభం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 16 : కృష్ణా గోదావరి జలాల పంపిణీ సమస్యపై, ఇవాళ కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు ఇక్కడ సమావేశమై చర్చలు ప్రారంభించారు.

వీరి సమావేశం సచివాలయంలోని కమిటీ గదిలో జరిగింది. కేంద్ర ఇరిగేషన్ శాఖామంత్రి హఫీజ్ మహమ్మద్ ఉపమంత్రి, హాథీ పి. డబ్ల్యుడి కార్యదర్శి సత్యదేవ్ ప్రణాళికసంఘం తాలూకు చీఫ్ ఇంజనీర్ నాగ్ ఆంధ్రప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, అటవీశాఖమంత్రి శ్రీ పళ్ళంరాజు, ఇరిగేషన్ సలహాదారు వెంకటకృష్ణయ్య, ఇంజనీర్లు జి. ఎ. నరసింహారావు ఎ. ఆర్. వెంకటరామన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తృతీయ ప్రణాళికలో చేర్చిన పథకాలను అనుసరించి ప్రకారం కొనసాగించడానికి, వీలుగా, కృష్ణా గోదావరి జలాల పంపిణీ సమస్యను, ఏదో విధంగా కొన్ని సర్దుబాట్లద్వారా తేల్చవలసిన కేంద్ర మంత్రులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోందిట.

మైసూరు మహారాష్ట్రాల కోర్కెలను కొంతమేరకు తీర్చడం బాగుంటుందని కూడా వీరి అభిప్రాయం. అయితే ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధులు, నదీజలాల పంపిణీలో ఏ సర్దుబాట్లు చేసినా, అవి 1951 ఒప్పందాన్ని ఆధారం చేసుకునే జరగాలని, స్పష్టం చేసినట్లు తెలిసింది. మైసూరు మహారాష్ట్రాల కోర్కెలు గొంతెమ్మకోర్కెలుగా ఉన్నవని, ఏ సర్దుబాట్లయినా, రాష్ట్రాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని మాత్రమే జరగాలని కూడా ఆంధ్రప్రతినిధులు చెప్పారు.

కేంద్ర ఇరిగేషన్‌మంత్రి హఫీజ్ మహమ్మద్ ఉపమంత్రి హాథీ నిన్న సాయంకాలం వచ్చారు. విశాఖపట్నం ప్రణాళికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి, ఆహార శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, చీఫ్ ఇంజనీరు వెంకటకృష్ణయ్యర్, జి. వి. నరసింహారావు, పి, డబ్ల్యు. డి. ఉపకార్యదర్శి శ్రీ ఖాదరీ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

కేంద్రమంత్రుల గౌరవార్థం ఈ మధ్యాహ్నం ముఖ్యమంత్రి విందు చేశారు.

'కాశ్మీర్‌లో వేరే కాంగ్రెస్ అక్కర్లేదు'

బక్షీ అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 15: కాశ్మీర్‌లో భారతజాతీయ కాంగ్రెస్ శాఖను వేరే ఏర్పరచవలసిన అవసరం ఏమీలేదనీ, కాశ్మీర్ జాతీయ మహాసభ కాంగ్రెస్ లక్ష్య ఆశయాలకోసమే కృషిచేస్తోందనీ కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ అన్నారు.

శ్రీ బక్షీ ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య జాతీయ మహాసభ జాతీయ మహాసభలో లీనం కావటంవల్ల ఆ రాష్ట్రంలో అభ్యుదయశక్తులు బలపడిన వన్నారు.



భారత చైనాల సంబంధాలు బాగయ్యే అవకాశం శూన్యం

నానాటికీ పెకింగ్ ధోరణిలో మొండితనం: భారత రాయబారి సిబ్బందిపై హింస

న్యూఢిల్లీ, జనవరి 15 : చైనా-భారత దేశాల సంబంధాలు ఇప్పుడు ఎంతగా చెడిపోవాలో, అంతగానూ చెడిపోయినాయి. భారత ప్రభుత్వానికి ఇప్పుడు ఇదే పెద్ద సమస్య అయిపోయింది. మరి ఈ సంబంధాలను బాగుపరచుకునే వీలుగూడా ఏమీ కన్పించడంలేదు. ఇప్పుడు తిరిగి సరిహద్దులను గురించిన సమాలోచనలు ప్రారంభంకావాలంటే పరిస్థితి కొంతవరకైనా మార్పు చెందవలసుంటుంది.

ఈ రెండు దేశాల మధ్యవున్న తగాదాలను తాను చేయగల్గినదంతా చేసివేశానన్న ధోరణిలో చైనా వ్యవహరిస్తున్నది. వారిద్వారా, వీరిద్వారా ఆ మాటను చెప్పిస్తున్నది. ఇక ఇప్పుడు ఏమి చేయవలసివున్నా, భారతదేశమే చేయాలిగాని, మేము చేయవలసినదంతా చేశాము అంటున్నది.

భారతదేశంతో వ్యవహారంలో చైనా ప్రభుత్వం పంచశీలను పూర్తిగా భగ్నం చేసింది అంటూ భావనగర్ కాంగ్రెస్ మహాసభ ఆమోదించిన తీర్మానాన్ని గురించి చైనా ఒక అధిక్షేపణను పంపించింది. తాము ఈ వ్యవహారంలో ఉద్రేకాలను ఎంత అణిచిపెట్టదలుచుదామని ప్రయత్నించినా, చైనా తన ధోరణిలో ఆ ఉద్రేకాలను రెచ్చకొట్టడానికే ప్రయత్నంచేస్తూ వుండటం భారత ప్రభుత్వానికి చాలా చికాకు కల్గిస్తున్నది. పెకింగ్‌లో భారత రాయబారి కార్యాలయం ఉద్యోగులపట్ల నానాటికి అసభ్యంగా పరిణమిస్తున్నది. భారత రాయబారి స్వంత గుమాస్తాను చైనా నడి బజారులో కొరడా దెబ్బలు కొట్టించింది. ఇందుకు పనికిమాలిన ఆరోపణలు ఏవో అతని మీద చేసింది. భారత రాయబారి ఈ చర్య పట్ల తన అనుమతిని తెలియజేశారుగాని లాభంలేకపోయింది. అంతేగాక భారత రాయబారి డ్రైవరును, వంటవాణ్ణి కూడా చైనా అధికారులు అరెస్టు చేశారు. ఇంకా వాళ్లను వదిలిపెట్టలేదు.

దీనికితోడు ఈమధ్య బర్మా—చైనాలు తమ తమ సరిహద్దుల విషయమై కుదుర్చుకున్న ఒప్పందంలో భారతదేశం తాలూకు ప్రాంతం కొంత చైనాదిగా చూపించబడింది. భారత ప్రభుత్వం అయితే, ఇంకా అధిక్షేపణను తెలియజేసిందికానీ చైనా దగ్గరనుంచి ఇంతవరకు జవాబులేదు.

బర్మా—చైనా—భారతదేశం సరిహద్దు కలిసేచోట,వుండుకున్న తగాదాను రమూడు దేశాలు కలిసి తేల్చుకోవాలని బర్మా అభిప్రాయం అయినట్లు, తాము కుదుర్చుకున్న ఒప్పందంలో గూడా ఆ విషయం అల్లాగే వున్నట్లు ఈమధ్య ఢిల్లీకి వచ్చినప్పుడు బర్మా ప్రధాని శ్రీ ను తెలియజేశారు. కాని, బర్మా—చైనా ఒప్పందానికి గ్రహణపడివున్న దేశటుంలో మాత్రం ఆ తగాదాలున్న ప్రాంతాన్ని చైనాలో చేరిపోయినట్లు చూపిస్తున్నది.

ఈ రకమైన క్రొత్త తగాదాలను గురించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇంతవరకు ఒక్క బహిరంగ ప్రకటన గూడా చేయలేదు.

డిగాల్ విధానాలను భగ్నం చేసేందుకు ఫ్రెంచి వలసవాదులచే పోటీ ప్రభుత్వం

న్యూయార్క్, జనవరి 16 : ఆల్జీరియాకు స్వాతంత్ర్యమివ్వాలని అధ్యక్షుడు డిగాల్ తలపెట్టిన పథకాలను ధిక్కరిస్తూ ఫ్రెంచి వలసవాదులు, దక్షిణయూరప్‌లోని ఒకదేశంలో ప్రవాస ఫ్రెంచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ విలేఖరి బయటపెట్టాడు.

ఈ కొత్త ప్రభుత్వ విధానాలు : (1) ప్రస్తుతానికి అహింసా పద్ధతుల్లో ప్రతిఘటించాలని, (2) డిగాల్ విధానాలను బలపరచే ఏ వ్యక్తికైనా - యూరోపియన్‌గానీ, ముస్లింగానీ - సరే మరణశిక్ష విధించాలని."

250 లక్షల డాలర్ల కెనడా సహాయం

కొలంబో పథకంక్రింద మంజూరు: 1960-61 లో పెట్టుబడుల వినియోగం

బొంబాయి, జనవరి 15 : కొలంబో ప్రణాళిక క్రింద కెనడాప్రభుత్వం, 1960-61 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి 250 లక్షల డాలర్ల విరాళాన్ని కేటాయించింది.

ఈ మొత్తాన్ని పెట్టుబడుల కింద వినియోగించటం జరుగుతుంది.

కెనడామంత్రి కెనడా కామన్స్ సభలో ప్రభుత్వ నాయకుడు అయిన గార్డన్ చర్చిల్ ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు, భారతదేశంలోని కొలంబో ప్రణాళిక ప్రాజెక్టుల నిమిత్తం ఆయన ఇక్కడికి వచ్చారు.

కెనడా విదేశాంగ వ్యవహారాల శాఖ తాలూకు విదేశీ సహాయ కార్యాలయం అధిపతి శ్రీ హెచ్. ఓ. మెరాన్ గూడా ఆయనతో వచ్చారు.

కెనడా భారతదేశాల సమిష్టికృషితో ట్రాంబేవద్ద నిర్మిస్తున్న అణుశక్తి యూక్లియర్ రియాక్టర్ పూర్తి చేయడానికి గాను, అల్యూమినియం, నాగి, నికెల్ రూపంలో పెట్టుబడిసహాయం చేయటానికి డిఫెన్‌బేకర్ మంత్రివర్గం ఆమోదించినట్లు శ్రీ చర్చిల్ ప్రకటించారు. ఈ లోహాల మొత్తంవిలువ 117 లక్షల డాలర్లు ఉంటుంది. ఇంతేగాకుండా 70 లక్షల డాలర్ల విలువగల గోధుమలు, మద్రాసు రాష్ట్రంలో నిర్మిస్తున్న కుందాల విద్యుత్ ప్రాజెక్టు మూడవ దశలో కావలసిన విదేశీమారకపు ఖర్చుల క్రింద 35 లక్షల డాలర్లుగూడా కెనడా సహాయం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

కరాచీ, జనవరి 15 : వైనీస్ వీపులున్ రిపబ్లిక్ సరిహద్దుగుర్తుపెట్టేవిషయంలో పాకిస్తాన్‌తో పొప్పుకుంది.

రువాండా దుర్వినియోగం : బెల్జియంకు భద్రతామండలి రక్షణ

ఆసియాఫ్రికా రాజ్యాల తీర్మానం ఓటుమి

ఐక్యరాజ్యసమితి, జనవరి 14 : రువాండా ఉరుండీ విషయంలో సమితితో కుదుర్చుకున్న ధర్మకర్తృత్వ ఒడంబడికను బెల్జియం ఉల్లంఘించిందంటూ ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతామండలి తిరస్కరించింది.

ఒప్పందాన్ని బెల్జియం ఉల్లంఘించిందీ, లేదీ దర్యాప్తు జరపాలని భద్రతామండలి, సమితి సర్వప్రతినిధి సభలే సిఫార్సు చేయవలసిందిగా ఈ తీర్మానంలో ఆసియాఫ్రికా రాజ్యాలు కోరాయి. తీర్మానానికి అనుకూలంగా 4 ఓట్లు మాత్రమే వచ్చాయి. తతిమ్మా 7 రాజ్యాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. సింహళం, లైబీరియా, అరబ్ రిపబ్లిక్‌లు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

తీర్మానాన్ని భద్రతామండలి తిరస్కరించగానే, సోవియట్ ప్రతినిధి వాలేరియన్ జోరిన్ మాట్లాడుతూ మండలి తన కర్తవ్య నిర్వహణలో విఫలమైంది గాబట్టి, ఇక ఈ విషయాన్ని సమితి సర్వప్రతినిధిసభ చర్చించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, సమావేశం వెంటనే జరగాలో లేదో ఆయన స్పష్టం చేయలేదు. ఇప్పటి ఏర్పాటు ప్రకారం సమితి మార్చి 7న గాని మళ్లా సమావేశంకాదు.

బెల్జియం ఆరోపణ

రువాండా ఉరుండీలోని కొనియి ప్రాంతంలో కాంగో సైన్యాలు, రాత్రిపగలనక గురువారంనుంచీ నిరంతరం కాల్పులు సాగిస్తున్నవని, బెల్జియం ప్రతినిధిలోరిపక్ భద్రతామండలికి చెప్పారు. రువాండాభూభాగాన్ని ఉల్లంఘించడమేగాక రువాండాప్రజలపై ఆధునిక ఆయుధాలతో ఫిరంగులతో ఇలాతీవ్రంగా దాడిచేయడం సమితిప్రధాన కార్యదర్శి గమనించాలని ఆయన కోరారు.

తీర్మానం పై ఓటింగ్ ప్రారంభమయ్యేముందు, సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్‌స్కోల్డ్ మాట్లాడుతూ కాంగోలో ఇప్పుడు పనిచేస్తున్న సమితి సభ్యత్రి సంఘాన్ని అందరూ బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

సోవియట్ ప్రకటనలు అర్థంలేనివని అంటూ ఆఫ్రికారాజ్యాలకు, తనకు విభేదాలు కల్పించడానికి ఉద్దేశింపబడినవేనని హామర్‌స్కోల్డ్ అన్నారు.

కాంగో పాలకమండలిలో ఒక రెవ మారియాకర్డోసో కాంగోలో భారీఎత్తున విద్రోహం సాగకుండా నివారించాలని రష్యా, మరికొన్ని రాజ్యాలు, లుమంబా అనుయాయులతిరుగుబాటుకు ఆర్థిక సహాయం ఇచ్చి తోడ్పడుతుందని అన్నారు.

రాచపాల్‌సింగ్‌పై అఘాయిత్యం

గురుద్వారా బయటికి లాక్కుపోవటానికియత్నం

న్యూఢిల్లీ, జనవరి 15: స్థానికఅకాలీ శాయకుడు సర్దార్ రాచపాల్‌సింగును సీలింగంజ్ గురుద్వారానుంచి బయటికి లాక్కురావటానికి ఇవ్వాళ ఒకప్రయత్నం జరిగినట్లు తెలిసింది.

ప్రొద్దున 10-45 కి రాచపాల్ సింగ్ ప్రార్థనచేసి వెడుతూంటే, కొంతమంది ఆయనమీదపడి, గురుద్వారా సింహద్వారం వద్దకు ఈడ్చుకు పోవటానికి ప్రయత్నించారట. అంతలో ఆయన అనుచరులు పరుగెత్తుకు వచ్చేసరికి వారు పారిపోయారట.

రాచపాల్ సింగ్ దరిమిలాను ఒక ప్రకటనచేస్తూ, గురుద్వారా సంఘ సభ్యులే కొంతమంది, పోలీసుల కుమ్మక్కుతో ఈప్రయత్నం చేసినట్లు ఆరోపించారు.

అశోక శాసనసందర్భంలో రాచపాల్ సింగ్ నుపట్టుకోవటానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కాని ఆయన గురుద్వారాలో తలదాచుకొంటున్నందున అది సాధ్యపడటంలేదు.

ఉత్తమ సాంఘిక నాటకానికి రు 2000 లు బహుమతి

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్ణయాలు

విజయవాడ, జనవరి 15 : తెలుగులో వ్రాయబడే ఉత్తమ సాంఘిక నాటకానికీ, తెలుగు కన్నడ భాషలపై వాటి వాటి పరస్పర ప్రభావం గురించి వచ్చే ఉత్తమగ్రంథానికీ రెండేసి వేల రూపాయలు బహూకరించటానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గం నేడు నిశ్చయించింది.

కార్యవర్గ సమావేశం నేడిక్కడ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతనను జరిగింది. తెలుగు నిఘంటువు రెండవ సంపుటాన్ని మార్చి చివరివారంలోనూ, 'నన్నయపదనూచిక'నువిప్రిల్ మొదటివారంలోనూ ప్రచురించటానికి నిశ్చయించింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సంపాదకత్వాన తెలుగుపద్య నిఘంటువు నొకదాన్నీ, ఉదాహరణ వాక్యాల నిఘంటువు నొకదాన్నీ తయారుచేయించటానికి కూడా నిశ్చయించింది.

ఆస్థానకవి శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రి మృతికి సంతాపం వెల్లడిస్తూ ఒక తీర్మానం చేసింది.

చిన్నయసూరి,గురజాడఅప్పారావుల శతజయంత్యుత్సవాల సందర్భంలో హైదరాబాదులో విద్వద్గోష్ఠులు ఏర్పరచాలని కూడా తీర్మానించింది.

గవర్నర్ కార్యక్రమం

హైదరాబాదు, జనవరి 13:- గవర్నర్ శ్రీ ధీమసేన్ సాచార్, శ్రీమతి సాచార్‌తో కలసి జనవరి 17 న ఢిల్లీ వెళతారు. మార్పుచేసిన కార్యక్రమం ప్రకారం ఈ నిర్ణయం జరిగింది. వారు తిరిగి జనవరి 25 న తిరిగివస్తారు.

జనవరి 27 న గవర్నర్ దంపతులు మద్రాసువిడిదుగా తిరుపతి వస్తారు. జనవరి 30 న తిరిగి హైదరాబాదు చేరుకొంటారు.

కదం-మంచిర్యాల గోడౌను తారు వెయ్యడానికి ప్రభుత్వం 6 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

వసంతకుసుమాకరము
మధుమేహము, అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయం మాత్రలు
నరములకుపటుత్వము, బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మీ విలాసరసము
క్షయ, శ్వాసకాసలు, డబ్బసము పోగొట్టును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు
ఆలమూరుపోస్టు • తూర్పుగోదావరి జిల్లా
ఆంధ్రదేశమంతటనుబ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
ఏజన్సీ :—2 రత్తన్ బజారు, మద్రాసు-3.

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్
వాడండి
అది కల్తీలేనిది
Camel
EUCALYPTUS OIL I.P.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆక్టుద్వారా 1956 లో స్థాపించబడినది)
మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు
శ్రీమతి పోమిరెడ్డి జీవితముపై డివిజనల్ ఆఫీసు వారు యిచ్చిన పాలసీ నెం. 12914098 పోయినట్లు యీ ప్రకటన యిబ్బందిపడినది. ఎవ్వరికీ, ఎట్టి అభ్యంతరములు యున్నప్పటికీ యీ ప్రకటన తేదీ నుండి ఒక నెలరోజులలో మాకు తెలియ పర్చకలయరును. అట్లు తెలియపరచనిచో మేము డూప్లికేట్ పాలసీ యివ్వగలము.
ఆర్. నమన్న, డివిజనల్ మేనేజర్,
స్టేషన్ : మచిలీపట్నం 9-1-61

తాడిపత్రి మునిసిపాలిటీ
టెండరు నోటీసు
1961-1962 గాను స్టేషనరీ సామాను సప్లయి చేయుటకు మరియు, ప్రింటింగు మరియు టెండింగు పనులకుగాను సీలు చేసిన టెండర్లు ఒక్కొక్క దానికి రూ. 50/-ల డిపాజిట్టుతో 25-1-61 తేది సాయంకాలము 4 గంటలకు గాని అంతకు ముందుగాని యీ దిగువ పంతకము చేసినవారికి చేరునట్లుగా కోరబడుతున్నవి. టెండరు ఫారములు రూ. 0-50 లు కట్టిన పిమ్మట యివ్వబడును.
(సం) యస్. వి. సుబ్బారావు,
కమీషనరు, తాడిపత్రి.

టెండరు నోటీసు
సుభాస్ విధినుండి నరసింహంగోడ్డు వరకు పెద్దబొట్లవారి వీధికి, ఆస్ఫాల్ట్ కాంక్రీట్ ఉపరిభాగము వేయుటకు కాకినాడ మ్యునిసిపల్ కమీషనరువారి చేత సీలు చేయబడిన టెండర్లు తిరుపతీసు తేదీ 25-1-61 సా॥ 4 గం॥వరకు తీసికొనబడి, ఆ దినము సాయంకాలమునే 4-30 గం॥కు తెరవబడును. ఆఫీసు పని చేయు గంటలలో ఏ పనిచేయు దినములలో నైన మ్యునిసిపల్ ఇంజనీరువారికి రూ. 4-12 నయాపైసాలు చెల్లించి, 24-1-61 సా॥ 4 గం॥లలోగా టెండరు ఫారములు పొందవచ్చును. షెడ్యూల్ ఏ లో, తెలుపు ప్రతి పనికి ఖచ్చితమైన రేట్లు తెలుపవలెను. టెండర్లను తీసికొనుటకును, కాటిని తిరిగిన కారణములు తెలుపకుండా, లోనికి చేయుటకును మ్యునిసిపల్ కౌన్సిలుకు సర్వహక్కులు కలవు. టెండరు వారాలకు సెక్యూరిటీగా రూ. 875/-లు డిపాజిటు చేసికొనవలయును.
(సం) సి.వి. సుబ్బయ్య చౌదరీ,
కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, కాకినాడ.

టెండరు నోటీసు
ఈ క్రింద తెలిపిన రకములైన కార్యాలయ పరికరములు, సైన్సు సామగ్రి సప్లయి చేయుటకు సీలు వేసిన కొటేషనులు కోరబడుచున్నవి. కావలసిన సామగ్రి వివరములు యీ క్రింద వివరింపబడినవి. పూర్తి వివరములు కావలసిన వారు పదిరూపాయిల, 1 టికి రు 1/- వంతున అదిలాబాద్ జిల్లా పరిషత్ ఆఫీసునందు చెల్లించి పొందవచ్చును. సీలు వేసిన కొటేషనులు అందుకొనుటకు ఆఖరు తేది 25-1-61
పై తేదీకి దరిమిల్లా వచ్చే టెండర్లు కనుపింపబడవు. తిక్కువ టెండర్ల సైజు పరిధులు కారణము తెలుపనవసరము లేకుండా జిల్లా పరిషత్ కార్యదర్శి నిరాకరించుటకు తగిన అధికారములు కలిగియున్నారు. కార్యదర్శి
జిల్లా పరిషత్, అదిలాబాద్.
1. హెయ్యర్ సెకండరీ, మల్టీ పర్పస్ స్కూళ్ళకు సైన్సు, ఆర్టు, లిటరేచరు సబ్జెక్టులలో రెఫరెన్సు పుస్తకములు.
2. ప్రాక్టికల్స్ చేయుటకు సైన్సు ఉపకరణములు.
8. విద్యార్థులకు ప్రదర్శించుటకు, బోధనోపకరణములు మొదలైనవి.
4. దేశపటములు, చార్టులు.

దక్షిణ రైల్వే
విజయవాడ డివిజను
టెండరు నోటీసు
ఈ దిగువ నియ్యబడిన, పెడ్డయిందు 1-2-61 నుండి 31-3-62 వరకు ఫ్యూయల్ హాండలింగు పనికై, సీలు చేయబడిన టెండర్లు ఈ దిగువ పంతకము చేయబడినవారిచే తీసికొనబడును.
పేరును నుండుగా చెల్లించవలసిన (1) కూలీ టెండరు రూ. 500/-
టెండర్లు నిర్ణయించిన ఫారములో సేదాఖలు చేయవలెను. పదరు టెండరు ఫారములు, డివిజల్ సూపరింటెండెంటు (మెకానికల్ బ్రాంచ్) విజయవాడ వారి ఆఫీసులో, డివిజను పేమాస్టరు వారి వద్ద రూ. 8/- చెల్లించి పొందిన రశీదు కాఖలు చేసి, పొందవలయును. ఇవి 12-1-61 నుండి 28-1-61 వరకు విక్రయింపబడును. (ఈ డబ్బు తిరిగి ఇవ్వబడదు.) టెండరు ఫారములకుగాని, దిపాజిటుకుగాని, మని ఆర్డరు చేసిన వాటిని డివిజనలు సూపరింటెండెంటు (మెకానికల్) విజయవాడ వారిచేత తీసికొనబడదు. కాని వాటిని డివిజనల్ పే మాస్టరు చేత అంగీకరింపబడును. టెండర్ దిపాజిటును విజయవాడ డివిజను పే మాస్టరువారికి 24-1-61 మ॥ 12 గంటలలోగా చెల్లించవలయును.
విజయవాడ డివిజనును సూపరింటెండెంటు (మెకానికల్) వారిచేత టెండర్లు తీసికొనబడు కడపటి తారీఖు 25-1-61 (మ॥ 12 గంటలకు పూర్వము)
టెండర్లను ఏకారణములు తెలుపకయే త్రోసివేయుటకు విజయవాడ, డివిజను సూపరింటెండెంటు వారికి అధికారమున్నది.
డివిజనల్ సూపరింటెండెంటు,
విజయవాడ. 9-1-61

క్రీడారంగం

పాకిస్తానీలకు దీటుగా భారతజట్టు ఆట

4 వ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 146 పరుగులు

మద్రాసు, జనవరి 15: మూడురోజుల క్రిందట ఇక్కడ ప్రారంభమైన నాల్గవ టెస్టులో పాకిస్తాన్ ఎనిమిది వికెట్లకు డిక్లేర్ చేసిన 448 కి జవాబుగా భారతదేశం నేడు తమ మొదటి ఇన్నింగ్స్‌లో టీ వేళకు, 2 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. కంట్రాక్టర్ 89 పరుగులతోనుమంజ్రేకర్ 20 పరుగులతోను ఆటలో ఉన్నారు.

నిన్న సాయంత్రం ఆట ఆఖరుకు పాకిస్తాన్, ఎనిమిదివికెట్ల నష్టానికి 448 పరుగులు చేసింది. ఇంతవరకు భారతజట్టుతో ఆడిన టెస్టులలో పాకిస్తాన్ ఇంత పెద్దస్కోరు ఎన్నడూ చేసినట్లు లేదు.

పాకిస్తాన్ బాగానే ఆడినప్పటికీ భారతీయుల ఆటకూడా తీసివేయతగింది కాదు. భారతదేశం, లంచ్ వేళకు నష్టంలేకుండా 81 పరుగులు చేసింది. ఈ టెస్టులలో లోగడ ఎన్నడూ నష్టం లేకుండా 81 పరుగులు సాధించి ఉండలేదు.

తర్వాతి నిన్నటి ఆటలో నయాద్ ఖితిమానం (సెంచరీ) చేయటం, జీవాయ్ మొత్తిక సాలుగు వికెట్లు స్వాధీనం చేసుకోవటం ముఖ్యంగా పేర్కొనవలసిన విశేషాలు. మరి నిన్నటి ఆఖరు ఓవర్ లో ఇద్దరు బాట్స్‌మెన్‌ను 'డిస్మిస్' చేయటంద్వారా జెళాయ్, గొప్ప సందడిని కలిగించారు. ఉమ్రిగర్ 64 పరుగులకు రెండు, సురేంద్రనాథ్ 99 కి ఒకటి, బోర్డే 105 కు ఒకటి తీసుకున్నారు.

స్కోరు: పాకిస్తాన్ (మొదటిఇన్నింగ్స్) హనీఫ్ మహమ్మద్—62; ఇంతియాజ్ అహ్మద్—135; నయాజ్ అహ్మద్—103; జావేద్ బర్కీ—19; వాలిస్ మాథియాస్—49; ముష్తాక్ మహమ్మద్ 41; నసీముల్ ఘనీ—5; ఇంతేకాబ్ ఆలమ్—13; ఫజల్ మహమ్మద్ 4; ఎక్స్ట్రాలు 17; మొత్తం ఆఖరున ఎనిమిది వికెట్లకు 448.

వికెట్లు నష్టమైనదశలు: 1—162; 2-252; 3-322; 4-338; 5-408; 6-420; 7-444; 8-448.

బౌలింగ్ వివరాలు: జళాయ్ 28-5; 4-86-4; సురేంద్రనాథ్ 38-10-99-1; గుప్తే 30-9-97-0; ఉమ్రిగర్ 53-24-14-2; బోర్డే 33-4-105-1.

భారతదేశం (మొదటి ఇన్నింగ్స్) లైసెంహి (బాటు చేస్తున్నారు) 32; కంట్రాక్టర్ (బాటు చేస్తున్నారు) 49; ఎక్స్ట్రాలు 0; మొత్తం భోజన విరామ సమయానికి నష్టం లేకుండా 81.

208 పరుగులకు 10 వికెట్లు నష్టం

వెస్ట్ ఇండీస్ ఆస్ట్రేలియాల 3 వ టెస్టు తీరు

సిడ్నీ, జనవరి 14: ఆస్ట్రేలియా వెస్ట్ ఇండీస్ మధ్య జరుగుతున్న మూడవ టెస్టులో నేడు 208 పరుగులకు పది వికెట్లు పరుసగా ఒకదాని వెనుక ఒకటి నష్టమైపోయాయి.

నిన్న సాయంత్రం తమ మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లకు 208 పరుగులతో సాధించిన వెస్ట్ ఇండీస్ జట్టు నేడు 339 కి అంతా అవుటయ్యారు. దీనికి జవాబుగా ఆస్ట్రేలియా 172 పరుగులకు అయిదు వికెట్లు నష్టపడ్డది.

ఆస్ట్రేలియన్లలో నార్మన్ ఓనీల్ ఒక్కరే సరిలయిన టెస్టు బాట్స్‌మన్‌గా కనిపించారు. 2 గంటలు 22 నిముషాలలోను ఆయన 71 పరుగులు సాధించారు. ఇందులో పది బౌండరీలు.

ఆంధ్ర పోలీసులపై గూర్ఖాల గెలుపు

డ్యురాండ్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, జనవరి 14: డ్యురాండ్ ఫుట్‌బాల్ టూర్నమెంటు క్వార్టర్ ఫైనల్లో గూర్ఖా బ్రిగేడ్ జట్టు ఒక్క గోలుతో ఆంధ్రప్రదేశ్ పోలీసును ఓడించింది.

గూర్ఖాల ఇన్‌సైడ్ రైట్ సిరిబహదూర్, ఆరు నిముషాలలో ఈ గోలు కొట్టారు.

గూర్ఖాలు ఇప్పుడు మోహన్ బగన్‌తో ఆడుతారు.

గజపల్లి నరసింగరావు స్మారక క్రికెట్

రాజమండ్రి, జనవరి 12: ఇక్కడ జరుగుతున్న గజపల్లి నరసింగరావు స్మారక క్రికెట్ టూర్నమెంటులో తుదిపోటీ నిన్న కొమ్మిరెడ్డి క్రికెట్ క్లబ్బుకు (కాకినాడ), దాసనాయిపేట క్రికెట్ క్లబ్బుకు (రాజమండ్రి) మధ్య జరిగింది. ఆంధ్రరాష్ట్ర క్రికెట్ జట్టులో ఆడుతున్న ప్రముఖులు గోపన్న, రమణమూర్తి, నజీరుద్దీన్, జి. యస్. యన్. రాజు, యస్. రామారావు, రాష్ట్ర క్రికెట్ శిక్షకులు శ్రీ ఆర్. వి. యస్. రామారావు ప్రభృతులు ఇందులో పాల్గొన్నారు.

దానవాయిపేట క్లబ్బు ఆట ప్రారంభించి నాలుగు వికెట్లకు 57 పరుగులు చేసినతరువాత, కొమ్మిరెడ్డి జట్టు గెలిచినట్లు అంగీకరించి ఆటనుంచి విరమించారు.

కర్నాటకపై ఉస్మానియా గెలుపు

పశ్వవిద్యాలయ టెన్నిస్

హైదరాబాద్, జనవరి 12:—నేడిక్కడ ప్రారంభమైన దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ టూర్నమెంటులో ఉస్మానియా 3-0 సెట్లతో కర్నాటకను ఓడించింది.

యస్. పి. మిశ్రా (ఉస్మానియా) సతీష్ తళకర్ పుర్కరిని (కర్నాటక) సరాసరిసెట్లలో ఓడించారు. యస్. యస్. మిశ్రా (ఉస్మానియా) ఒక్క గేము కూడా పోనీయకుండా రెండు సెట్లలో యస్. వి. కులకర్ణి (కర్నాటక)ని ఓడించారు.

డబుల్స్ పోటీలో మిశ్రా సోదరులు సతీష్ కులకర్ణీలను 6-1, 6-0 సెట్లతో ఓడించారు.

ఈ టోర్నమెంటుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

సెమీఫైనల్స్‌లో కృష్ణా: ఉత్తరభారత టోర్నమెంట్

న్యూఢిల్లీ, జనవరి 12: ఉత్తరభారత లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో జాతీయ ఛాంపియన్ రామనాథ్ కృష్ణన్, కార్లోస్ ఫెర్నాండెస్‌లు (బ్రెజిల్ ఛాంపియన్) తమ ప్రత్యర్థులను పరాసరి సెట్లలో ఓడించి సెమీ ఫైనల్సులో ప్రవేశించారు.

ఆంధ్ర పోలీసులతో గూర్ఖా బ్రిగేడ్ డ్రా

డ్యురాండ్ ఫుట్‌బాల్

న్యూఢిల్లీ, జనవరి 12: అంధ్రప్రదేశ్ పోలీస్ ఔట్‌సైడ్ రైట్ యూసఫ్ సమయానికి సాధించిన సెంటర్ మూలంగా, ఇన్‌సైడ్‌లెఫ్ట్ జుల్ఫికర్ అద్భుతమైన గోలుతో, గోవా సైనిక్ విజేతలకు డ్యురాండ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నిలవ గలగటానికి ఆస్కారం కలుగజేశారు. ఊపిరి సలుపని తీవ్రపోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు, గూర్ఖా బ్రిగేడ్ జట్టు చెరిఒక గోలుచేసి సమఉజ్జీలైనారు. వీరి ఈ క్వార్టర్ ఫైనల్ ఆట తిరిగి శనివారం నాడు జరుగుతుంది.

ఇంకో క్వార్టర్ ఫైనల్‌లో కలకత్తా ఛాంపియన్లు, ఈ కప్పు విజేతలుఅయిన మోహన్ బగన్, భారత విమానబలం జట్టును 500 గోలులలో అవాయాసంగా ఓడించివేశారు.

ఆంధ్ర క్రికెట్ సంఘం 'అసమర్థత'

'అర్హత పాటించటం లేదు'

[illegible] తారీఖున వి. రాజగోపాలరావుగారు వ్రాసిన లేఖవలనే పోకులకు సెలక్షన్ కమిటీ కార్య నిర్వాహణ లోపము తేటతెల్లమయినది. ఒకప్పుడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆటగాళ్ళను కలిగియున్న ఆంధ్రదేశము నేడు క్రికెట్ విషయములో మాత్రం వెనుకబడియున్నది. పాకిస్తాన్ జట్టుతో ఆడవలసిన దక్షిణ మండలము జట్టులో మిగిలిన నాలుగు రాష్ట్రాలవారు (హైదరాబాద్‌తో సహా) ఉన్నప్పటికిని ఆంధ్ర క్రీడాకారుడు ఒక్కడైనను లేకపోవుట (కనీసం 12 వ వ్యక్తిగానైనను) శోచనీయం. మన కళ్ళ నీళ్ళు తుడుచుటకు రిజర్వులలో ఒకరిని మాత్రము వేసినారు. ఇది ఆంధ్రులందరికిని అవమానకరమైన విషయము. ఆంధ్రలో ఆటగాళ్ళు లేరా? ఉన్నారు. కాని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీలో అసమర్థత, అన్యాయం వలన వారు పైకి రాలేకపోతున్నారు. రాజగోపాల్‌గారి వ్రాసినట్లు ఆంధ్రా రంజీ ట్రోఫీ జట్టుకు గంటూరు—వీరాలలోని ఆటగాళ్ళు, వాళ్ళకిష్టమైన ఇతరులను సెలక్టు చేయుచున్నారేగాని అర్హతనుబట్టి సెలక్టు చేయుటలేదు. ఆంధ్రదేశములో మిగిలిన పూళ్ళలోని ఆటగాళ్ళు వీరికి కనబడరు. రంజీట్రోఫీ మ్యాచులలోనేగాదు, బాలురకుజరిగెడుపాఠశాల క్రికెట్ జట్టు విషయం కూడా అదేవిధంగా ఉన్నది. సెలక్షన్ ఎక్కడో, ఎప్పుడో యితర వివరాలగల నోటీసులు విశాఖపట్నంలోగాని, విజయనగరంలోగాని ఏ పాఠశాలకైనను పంపనే లేదు. మిగిలిన పూళ్ళలో గూడ అనుమానమే. ఏదో ఆ సమయానికి గుంటూరులోని చాతయి చేతకాని ఆటగాళ్ళను తీసికొనివెళ్ళడం, వారి అపజయంవలన ఆంధ్రుల ప్రతిష్ఠ పోగొట్టడం వీరికి అలవాటయింది. అంతే గాకుండా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో వేధాలేర్పడి రెండుగా చీలిపోయి రచ్చకెక్కడం జరిగింది. అందువలన క్రికెట్‌బోర్డు వీని విషయమై శ్రద్ధ తీసికొని అన్ని పూళ్ళలోని ఆటగాళ్ళను అర్హతలను బట్టి సెలక్టుచేయించి, క్రికెట్ అసోసియేషన్‌లోని విభేదాలను రూపుమాపి ఆంధ్ర క్రీడాకారులకు పూర్వౌన్నత్యము తీసికొనివత్తురని నమ్ముచున్నాను.

బి. ఎం. శర్మ,
(విశాఖపట్నం): క్రికెట్ అభిమాని.

లావోస్ వామపక్ష బలాలపై ప్రభుత్వ సేనల ద్విముఖదాడి

అసభ్యసంఘ సమావేశం జరపాలని నెహ్రూ

వియంతియేన్, జనవరి 15: జార్స్ మైదానంనుంచి ఆగ్నేయంగా సాగి బాన్‌టావియాంగ్‌ను స్వాధీనం చేసుకున్న లావోషియన్ వామపక్ష బలాలను ప్రభుత్వదళాలు ఉత్తర, పశ్చిమ దిశలనుంచి ముట్టడిస్తున్నట్లు సైనిక వర్గాల ద్వారా తెలుస్తున్నది.

బాన్‌టావియాంగ్‌పై ఒక సైనిక కేంద్రం నిన్న వామపక్ష బలాలకు పడినదని పేర్కొన్నారు. జార్స్ మైదానం మీద వామపక్ష బలాలపై ఎదురు దాడి చేయటానికి లావోస్ ప్రభుత్వం సైన్యాలను సమీకరిస్తున్నదని ఈ వర్గాల వారు తెలియజేశారు.

ఇదిలా ఉండగా మిలిటరు బలాలు జార్స్ మైదానానికి ఉత్తరంగా 50 మైళ్లు దూరంలో విళ్ నదిని దాటుతున్నాయని గూడా వార్తలు వచ్చాయి. టాంకులు, రాకెట్లతో గూడిన యుద్ధ విమానాలు ఈ బలాలకు అండగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆ వామపక్ష బలాలకు సహాయం గా ఆయుధాలు తిదితర యుద్ధసామగ్రితో రోజుకు 18 సోవియట్ విమానాలచొప్పున ఈ మైదానం మీద దిగుతున్నాయని ఫ్రెంచి బాటసారులు సేగోక్నారు. మితివాదవర్గాల తాలూకు మరో పటాలం రాజధాని నగరమైన లువాంగ్ ప్రబంగ్ నుంచి తూర్పుదిశగా సాగిపోతున్నట్లు కూడా తెలియవచ్చింది

జార్స్‌వద్ద రష్యా, చైనా ఉత్తర వియత్నాం వారెవరూ లేరు

కేంద్ర లావోస్‌లోని కీలక ప్రాంతమైన జార్స్ మైదానంలో రష్యా, చైనా, ఉత్తర వియత్నామ్ సైనికులు ఎవరూ లేరని, ఆ మైదానంనుంచి ఖాళీ చేసి వచ్చిన ఫ్రెంచి సైనిక శిక్షణ బృందం తాలూకు ఏడుగురు సభ్యులు వెల్లడించారు.

అక్కడ ఉన్న విదేశీయులల్లా ఉత్తర వియత్నాం నిపుణులు, సలహాదారులు మాత్రమేనని, ఉత్తరవియత్నామ్‌కు చెందిన సంచార వైద్యకాలగూడా ఒకటి అక్కడ ఉన్నదనీ వారు చెప్పారు.

అయితే హానోయ్ నుంచి జార్స్ విమానాశ్రయానికి సోవియట్ విమానాలు నిర్విరామంగా ఆయుధాలు తరలిస్తున్నట్లు పత్రికా సూత్రాలు పత్రికలు చెప్తున్నట్లు వీరు తెలిపారు.

లావోస్‌లో సత్వరచర్య: శ్రీ నెహ్రూ పునరుద్ఘాటన

నామ్‌పెన్, (కాంబోడియా) జనవరి 14: లావోస్‌లో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా కాంబోడియా సూచించినట్లు 14 రాజ్యాల సమావేశంకంటే, 'సత్వర చర్య' తీసుకొనవలసి ఉన్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ స్పష్టం చేసినట్లు భూమన్ వార్తా సంస్థ వెల్లడించింది.

త్రిసభ్య అంతర్జాతీయ అజమాయిషీ సంఘం అక్కడి పరిస్థితిని త్వరితంగా చక్కబెట్టగలదని ఆయన చెప్పారు.

హనోయ్ వద్ద యుద్ధవిరమణ

కాంగోలీ సైనికులతో సమితిబలాల ఒప్పందం

ఎలిజబెత్‌విల్లీ, జనవరి 15: నిన్న మధ్యాహ్నం జరుగంటలసేపు హోరాహోరీయుద్ధం జరిగినమీమ్మట, ఐక్యరాజ్యసమితి సైన్యాలు, కటాంగాలోని మనోనోవద్ద యుద్ధవిరమణ చేయటానికి అంగీకరించినట్లు సమితిప్రతినిధి ఒకరు వెల్లడించారు. కాంగోలీ సైన్యాలతో జరిగిన ఈ ఘర్షణలో ఏడుగురు సమితి సైనికులు గాయపడ్డారు.

వందలాది బలుబాతెగలవారు మనోనో విమానాశ్రయాన్ని ముట్టడించి సమితిసైనికులపై తెరలు తెరలుగా దాడి జరిపారనీ, అదంతా ఒక ఫుట్‌బాల్ పోటీమాదిరి సడిచిందనీ, ఒక ప్రత్యక్ష సాక్షి కథనాన్ని బట్టి తెలుస్తున్నది.

బలుబాలు, కాంగోలీ సైనికులలో 12 మందిదాకా మరణించినట్లు ఒక వార్త పేర్కొన్నది.

సుమారు 200 మంది సెజీరియన్లదాకా ఉన్న మనోనో వద్దకు మరికొంత మొరాకో బలగాన్ని చేరవేయటానికి సమితి యత్నించటంతో యుద్ధం చెలరేగిందని ఈ యుద్ధాన్ని తిలకించిన మొరాకో అధికారి తెలిపారు.

ముందు దళాలు దిగటంతోనే గట్టి వారాంతంలో ఉత్తరకటాంగా మీద దాడిచేసిన లుముంబా అనుయాయిదళంలోని కాంగోలీ సైనికులు మరతు పాకులతో కాల్పులు ప్రారంభించినట్లు ఈ అధికారి చెప్పారు.

'మొంబో దళాలను చూచి బలుబాలు, కాంగోలీ సైనికులు మిక్కిలి ఉత్తేజితులైనారు.

మేము దిగిన ఒక గంటసేపటికి బలుబాలు ఒక మొరాకో అధికారి మీద దాడి చేయటానికి ఉద్యుక్తులైనందువల్ల, మేమిక తప్పనిసరిగా కాల్పులు ప్రారంభించవలసి వచ్చింది.

విమానాశ్రయాన్ని పట్టుకోవాలనే సంకల్పంతో బలుబాలు రెండున్నర గంటలసేపు దాడి చేశారు. ఈ దాడిలో అయిదుగురు సెజీరియా సైనికులు గాయపడ్డారు. వారిలో ఒక బ్రిటిష్ మేజర్ గూడా ఉన్నారు.

సుమారు 12 మంది దాకా బలుబాలు కాంగోలీ సైనికులు నిహతులైనారు. అని మొరాకో అధికారి చెప్పారు.

సెజీరియా పటాలాన్ని నడిపిస్తున్న బ్రిటిష్ అధికారి లెఫ్టినెంట్ కర్నల్ స్పైస్ పరిస్థితి మహాక్లిష్టంగా ఉన్నట్లు నిర్ణయించారనీ కొత్తగా వచ్చిన మొరాకో బలగాన్ని, సైన్యాల ఉనికి వల్ల పరిస్థితి మరింత విషమించిందనీ ఈ అధికారి తెలియజేశారు.

ఆయన ఈ విమానాశ్రయాన్ని నిలుపుకోగల స్థితిలో లేనందువల్ల సెజీరియన్లు పనుకకు తిరిగిపోయారు.

రాత్రిమంచి పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు సమితి ప్రతినిధి చెప్పారు.

కాళహస్తి చెయిర్మన్‌కు ఉపాధ్యాయుల సన్మానం

కాళహస్తి, జనవరి 7: కాళహస్తి పట్టణ ప్రాథమికోపాధ్యాయ సంఘంవారు స్థానిక పురపాలక సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జయరాంరావు, ఆర్. పవన్, శ్రీ యస్. ఎల్లప్పరెడ్డికి సన్మానంచేశారు. ఈ సన్మాన సభకు పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎ. బలరామరెడ్డి అధ్యక్షతవహించారు. సంఘం అధ్యక్షులు శ్రీ టి. రామిరెడ్డి సన్మాన పత్రం సమర్పించారు. శ్రీమతి చేజర్ల రామరత్నమ్మ (కాన్సిలరు) ప్రసంగించారు. శ్రీ వెంకటసుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

రిపబ్లికన్ పార్టీ జాతీయ బహుమతి (100 రూ॥) పొందిన సీనియర్ బేసిక్ పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి పి. కెంబు రత్నమ్మగారిని కాళహస్తి పౌరసంఘంవారు సన్మానించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ సభకు డాక్టర్ పి. వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు. ఎలిమెంటరీ గ్రేడు నుంచి సెకండు గ్రేడుకు వచ్చి హిందీ విశారద పరీక్షలో గెలుపొందిన ఆమె దీక్షను, నిస్స్వార్థసేవను ప్రశంసించారు. వెంకటస్వామి, శ్రీ జయరాంరావు, మేజర్ సుబ్బారావు, పాహెబ్, టి. వి. కృష్ణమూర్తి (డిప్యూటీఇన్స్పెక్టరు), శ్రీమతి రామరత్నమ్మ, ఏ. వి. సుబ్రహ్మణ్యం, కె. నంద్యాలరాజు, వంకట్రామయ్య ప్రసంగించారు. శ్రీ వెంకటసుబ్బయ్య వందన సమర్పణలో సభ ముగిసింది. (స్వ. వి.)

అశోకవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7, ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

మంగళవారం, జనవరి 17

హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

ఉ॥ 6-30 సుప్రభాత్: కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శకలం 8-15 హిం. వా. 8-30 గోవిందరావ్ దస్తాలే: ఖయాల్ దేశ్.

మ॥ 10-15 క్రికెట్ సమీక్ష 12-20 విరామ సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము; బొబ్బిలియుద్ధం: బుర్రకథ 1-00 పన్నాలాల్ ఘోష్: బాన్సురీ 1-15 భజన్, గీత్ 2-00 భజన్, గీత్ 2-10 ఉ. వా. 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 క్రికెట్ సమీక్ష 3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 క్రికెట్ సమీక్ష.

సా॥ 6-00 సైనిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 కన్నడ శ్రోతలకు 7-15 మరాఠీ శ్రోతలకు: సుగమ సంగీత 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము (ఉర్దూ) 8-00 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-30 వింగరావ్ దంతాలే: ఖయాల్ కౌమోద్ 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 9-50 సుగమ్ సంగీత్ 10-00 గోవిందరావ్ దంతాలే: రాగ్ బహార్, ఖయాల్, తరానా 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

49.02 మీటరు

ఉ॥ 6-30 ఎ వలె.

(80.86 మీటర్లు)

మ॥ 10-15 ఎ వలె 12-30 ఎ వలె 2-00 పాకాల సా వి శ్రీ దేవి 2-50 ఎ వలె.

(6,.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వలె 7-45 వయోలిన్ 8-00 ఎ వలె 9 15 ఎస్. ఎల్. వి. తిరుమూర్తి 9-30 ఎ వలె 9-50 హరికథ కాలక్షేపం 10-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(367.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని, 7-15 కె. కణ్ణన్: వేణువు, 7-45 సంగీత శకలం, 8-15 హిం. వా.

మ॥ 12-30 హైదరాబాద్ నుండి రిలే 1-00 స్త్రీల కార్యక్రమము, 1-30 లలిత సంగీతం, 3 30 డి. కె. పట్టమ్మాళ్, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే)

సా॥ 6-00 సైనిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 స్వీయకవిత: అల్లంరాజు రంగనాయకులు, - చిన్న హనుమయ్య, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-00 కె. కణ్ణన్: వేణువు, 8-30 శ్రోతలు కోరిన పాటలు, 9.15 పునశ్చరణ: సంగీతశిక్షణ, 9-30 ఢిల్లీ నుండి రిలే, 9-50 హైదరాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-00 తుదిప్పాడల్ గళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తి. వార్తలు 7-30 కమలా నాగనాథన్: వయొలిన్ 8-00 మధురగీతం.

మ॥ 12-00 కార్మికులకు (తమిళము) 12.30 నూత్నమిక పాఠశాలలకు (తమిళము) 1-00 భజన కీర్తనలు 1-15 వాద్య గోష్ఠి 1-30 గానమంజరి 1-40 హిం. వా 1-55 గీతమంజరి 2-00 తి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము)

సా॥ 5-30 ఇ. వి. రామచంద్రన్ 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 తి. వార్తలు 7 30 చిత్రగానం 7-45 తిరుచ్చి వలె 9-00 సంగీతమాల 9-15 నాటిక (హిందీ) తెలుగుమాతృక: కీ. వి. సుబ్రహ్మణ్యం 9-30 తిరుచ్చివలె 9-50 కవితైమొళి (తమిళము) 10-00 సంగీతామృత: టి. బృందా, టి. ముక్త 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీతమంజరి 7 30 ఎ వలె.

మ॥ 10-15 క్రికెట్ సమీక్ష 12-45 ఎ వలె 1-00 ఎ వలె 1-40 గాత్ర సంగీతం 2-00 క్రికెట్ సమీక్ష 3 31 వాద్య సంగీతం 3-50 క్రికెట్ సమీక్ష.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 సైనిక ప్రకటనలు (ఆంగ్లము) 6-05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6.20 ఈ నాటి క్రికెట్ పోటీ సమీక్ష (తమిళము) 6-30 ఎమ్. బాలసరస్వతి 7-15 నోటు వాద్య 7 30 (ప్రసంగము (తమిళము) 7-45 ఎ వలె 9-15 హాస్యనాటిక (తమిళము) 10-00 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

లేఖలు:

పురపాలక సంఘాలలో పన్నుల పునఃపరిశీలన

సనేఖటివల్లిలో సంజీవినగర్

రాజోలు, జనవరి 14: సఖినేటివల్లిలో 164 మంది హరిజనులు, హరిజన క్రైస్తవులకు ఇళ్ల స్థలాల

మొగల్-ఎ-ఆజాం చిత్రంలో రాకుమారుడు (దలీప్) సలీం అతని ప్రియురాలు అనార్కలీల (మధుబాల) తొలి సమాగమం.

పోలెండ్‌లో చలనచిత్ర పరిశ్రమ

★ శ్రీ కె. నర్సయ్య ★

పోలెండులో సుమారు 8000 సినిమా హాలులున్నాయి. మన రాష్ట్రానికి-పోలెండుకు వైశాల్యంలోను, జనసంఖ్యలోను జీవితవిధానంలోను దగ్గర పోలికలున్నాయి.

పోలెండు నిర్మిస్తున్న చలనచిత్రాలపై గత యుద్ధం ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ప్రతి చిత్రంలోను కొంత యుద్ధప్రమాదం అగుపడుతుంది. మనపుడిరాకుసత్వం పోలిస్ ప్రజలు చవిచూచినంత పూర్తిగా ఇంకే దేశం ప్రజలు చవిచూడలేదు. 5 ఏండ్ల బాల బాలికలుకూడా మృత్యుస్వభావాన్ని, క్రూరత్వాన్ని అర్థం చేసుకొన్నారు అనిపిస్తుంది. అందువల్లనే వారి చిత్రాలలో యుద్ధం - దాని ఫలితాలు, యుద్ధం అయినతరువాత వచ్చే కష్టం త్రాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి.

"యుద్ధంతరువాత మొదటి సంవత్సరం" అన్న చిత్రం చూశాను. కష్టం త్రాలు, అధికారులకోసం వివిధవర్గాల హింసాకాండ ఈ చిత్రంలో ప్రధానాంశాలు. ఈ చిత్రం పోలిస్ ప్రజలను ఎంతో ఆకర్షించిందని చెప్పారు. అయితే ఆ చిత్రంలో చాల కొద్ది భాగం మాత్రమే మన్ను ఆకర్షించింది. దానిలో చూపిన సంఘటనలు అక్కడ దాదాపు అన్ని పట్టణాలలోనూ యుద్ధం ముగిసిన మొదటి రెండు మూడు సంవత్సరాలలో జరిగినవే అని చెప్పారు. మన దేశంలో గ్రామపార్టీల తగువులు చూపే చిత్రాలలోవలె ఉన్నదని చెప్పవచ్చు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు పిలువన్నిన్ని పోలిషు చిత్రాలను పంపే ఇతరదేశాల చిత్రపరిశ్రమతో పోటీ పడ్డాలను పోలిష్ నిర్మాతలు పెంపొందించుకొంటున్నారు. ఫీచర్, డాక్యుమెంటరీ, పప్పెట్ కార్టూన్, విద్యా చిత్రాలను నిర్మించి అంతర్జాతీయ కళా ప్రమాణాలతో వాటిని పరిశీలించుకుంటున్నారు.

పైన వివరించిన కల్లోల పరిస్థితులు నుండే తేరుకున్న వెంటనే పరిశ్రమలోని ప్రముఖులు టెక్నీషియన్లను, డైరెక్టర్లను పటిష్టపరచడం పెంపొందించుకోటానికి అవసరమయ్యే వాతావరణాన్ని తయారు చేసుకుంటున్నారు. లోడ్జిఅనే చోట ఫిలిం డైరెక్టర్లను తయారుచేసే ఇన్‌స్టిట్యూట్ పెట్టారు. స్టేట్ థియేటర్లు, ఫిలిం స్కూల్సు నిర్మించారు. గత పది సంవత్సరాలలోను ఎంతో మార్పు తీసుకు రాగలిగారు. వజిదా; మంకీ, మొదలగు యువక డైరెక్టర్లు ఉత్తమ చిత్రాలను నిర్మించారు. ఈ యువక కళాకర్తలు, నిర్మాతలు నేటి పోలిష్ ఫిలిం పరిశ్రమకు ఆణిముత్యాల లాంటి వారు.

ప్రొఫెసర్ కెర్సిట్రోస్కీ అధ్వర్యం క్రింద స్టేట్ థియేటర్, ఫిలింస్కూల్ పెంపొందాయి. ఫిలిం పరిశ్రమలో యుద్ధానికి ముందు ఖ్యాతి పొందిన కెర్సిట్రోస్కీ, కాన్ మొదలగు వారందరు చిత్రాలు తీయడంకంటే చిత్రాలు తీయగలిగిన పాదుర్భర్గంకల యువకుల్ని తయారు చేయుటకు ముఖ్యమనుకున్నారు.

స్టుడియోలు లోడ్జ్, కాట్కోవిట్జ్ లలో ఉన్నాయి. వార్సా నేలమట్టమయినకారణంగా అక్కడ స్టుడియోలు మొదట్లో నిర్మించలేదు. కొని థియేటరులో అభివృద్ధి అవుతున్న పనితనాలను పనిచూడ పరిశ్రమ వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఫిలిం పరిశ్రమకు అవసరమయ్యే పనితనాలను భరించే శక్తి పోలిష్ పరిశ్రమకు లేదని వారి భావం. అందుకు థియేటరుగా అభివృద్ధి అయినవారిన్నలోనే స్టుడియో ఉండటం సాధనమని ఫిలిం ప్రముఖులు, ప్రభుత్వం కలిసి నిర్ణయానికి వచ్చి వారిన్నలోనే ఫీచర్ ఫిల్మ్ స్టుడియోలు నిర్మిస్తున్నారు. 1961 లో ఆ స్టుడియోలలో చిత్రాలు తీయడం చేయటం ప్రారంభిస్తారు.

పరిశ్రమలో సత్యత్వం, అభివృద్ధి కొరవలంటే, సృజనాత్మకధోరణి పెరగాలంటే, నిర్మాణంలో స్టయిల్ పెరగాలంటే చక్కని వాతావరణం ఉండాలి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సాంకేతిక ప్రమాణాలు తక్కువైనా యువ నిర్మాతలకు, యువడైరెక్టర్లకు ఎక్కువ అవకాశాలు ఉండాలి. అందువల్లనే ప్రొడక్షన్ యూనిట్లను, రకయితలు, నిర్మాతల సంఘాలను పెంపొందించారు. పరస్పర చర్చలకు దోహదం కల్గించారు. ఒకేరకమ అభిరుచి కలిగిన వారికి ఆ పద్ధతిలో కి యూనిట్లను ఏర్పాటు చేశారు. ఈ యూనిట్లు సంవత్సరానికి 2 లేక 4 ఫీచర్ చిత్రాలు తయారు చేస్తాయి.

చలనచిత్రాలు పోలిషు సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్నాయా? పోలిష్ చిత్రాలు 4 కోట్లమంది ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఉన్నాయా? పోలిష్ పరిశ్రమ కళాత్మక విలువలను పెంచుకుంటూ అభివృద్ధి అవుతుందా? అంతర్జాతీయ స్థాయిని అందుకొంటుందా? అన్న ప్రశ్నలు చాల తీవ్రంగా చర్చిస్తున్నారు.

ఇక్కడ మనం గుర్తుంచుకోవాల్సిన విషయం పైన వివరించిన అభివృద్ధి కొరవడం నిర్మాణంలో పెరిగిన సంఖ్య. 1954-55 సంవత్సరాలలో 6 లేక 7 చిత్రాలు నిర్మిస్తే—1959 లో 30 చిత్రాలు నిర్మించారు. నిర్మాణ కాలం కూడా చాల అభివృద్ధి అయింది: ఇవికాక డాక్యుమెంటరీ, కార్టూన్, పప్పెట్ స్టుడియోలు చాల నిర్మిస్తున్నాయి.

పోలిష్ పరిశ్రమలో చాల ధోరణులు వచ్చాయి. 1960 లో సిద్ధాంతధోరణి, ఓవరి సిస్టమాటిక్, డాక్యుమెంటరీలాగా ఫీచర్ చిత్రాలు, నిర్మించాలన్న ధోరణి వచ్చింది.

సాంఘిక ప్రయోజనంతో చిత్రాలు నిర్మించడంలో పోలిష్ పరిశ్రమ ఈ దిగువ విధంగా సమస్యల నెదుర్కొంటుంది.

ప్రేక్షకులను ఆకర్షించి కళాభిరుచిని కళ్ళ తించాలి. అభిరుచి అన్నది సింపుల్ పాతపద్ధతిలోను కావచ్చు. ఆధునిక సమాజం పెంచే అభిరుచులకు, అనుభవాలకు అనుగుణంగా ఉండవచ్చు. ఒక ప్రేక్షకుడు కొన్ని సమయాలలో భావోద్రిక్తత కల్గించే చిత్రాలు కావాలనవచ్చు. కొన్ని సమయాల్లో వినోదం కోసమే చిత్రాలు చూడవచ్చు.

చిత్రాలు, విషయప్రాధాన్యతతో గాని, లేక మన స్వత్వం మొదలైన మానవవికాసాశాఖలలో అభివృద్ధిని వివరించేవిగాగాని ఉండవచ్చు. ఇనిఫర్మేటివ్ చిత్రాలు ప్రకృతి సమాజ విషయాల్ని డెమాటిక్‌గా వివరిస్తాయి. కొన్ని చిత్రాలు ఊరికే 'రిపార్ట్'జీ పద్ధతిలో సాంఘిక పరిణామాన్ని వివరించవచ్చు. ఇలాంటి చిత్రాలను పత్రికా వ్యాసాలతో పోల్చవచ్చు. వాటి డ్యూటీస్, ఫంక్షన్లు ఏదైనా కావచ్చు.

గుచుల్ని గుర్తించి పోలిష్ యువ నిర్మాతలు మంచి సంప్రదాయాలను సృష్టించి పరిశ్రమను ముందుకు తీసుకు పోతున్నారు.

ప్రజల జీవిత విధానానికి దూరంగా ఏదో సిద్ధాంత ధోరణిలో నిర్మించిన చిత్రాలు ప్రేక్షకులను ఆకర్షించవనీ, అలాంటి పరిస్థితులలో సాంఘిక ప్రయోజనం నిమ్మయిపోతుందని పోలిష్ చిత్ర నిర్మాణపు యూనిట్లు గ్రహించాయి.

డైరెక్టరు వజదా "యాషెస్ అండ్ డైమండ్స్" అనే చిత్రంలో యుద్ధం ముగిసిన తరువాత జరిగిన కుట్రలను చిత్రించి చూపుతాడు. ఒక యువకుడు కొంతమంది కుట్రదారులతో ఉండిపోతాడు; అతనిని పార్టీ నాయకుణ్ని చంపమని వాణిప్రభావానికి లోనైన కొందరు ప్రయోగిస్తారు. జీవితం మారిపోతుంది. కల్లోలం అయిన జీవిత పరిస్థితులలో శాంతి-స్థిరత్వం పెంపొందసాగాయి. అతనిలో కరుడు గట్టిన క్రూరత్వం, యాంత్రిక స్వభావంకూడా ప్రేమభావాలు పెంపొందసాగాయి. ప్రభుత్వం బలపడుతోంది. ఈ మార్పును యువకుడు గ్రహించుతాడు. పార్టీ నాయకుణ్ని చంపటం అనవసరమని భావిస్తాడు. తన వారితో అదే విషయాన్ని వాదిస్తాడు. కొని కత్తి నిండిన విద్రోహులు, చర్యలోని బలహీనత, ఎత్తుగడలోని మూర్ఖత అర్థం చేసుకోలేరు. అతన్ని చంపమని ఆజ్ఞాపిస్తారు. దానికి ఎదిరించితే అది అతని పిరికి తనమనుకొంటారని అయితేతో పే పార్టీ నాయకుణ్ని చంపుతాడు. తప్పించుకొని పారిపోయేటప్పుడు మిలిటరీ కాల్చివేస్తుంది.

వికసిస్తున్న ప్రేమ, ఆనందమయ జీవితాన్ని, కల్లోలాలు తెచ్చేవారు, కుట్రలు జేసేవారు ఎలా నాశనం చేస్తారో ఈ చిత్రంలో వజదా చాలా చక్కగా చిత్రించాడు. పర్రవాని జీవితం ఎలా వ్యర్థమైపోయిందో చూపించి, ప్రేక్షకులకు కుట్రదారుల స్వరూపాన్ని చూపాడు. నిర్భయాలను ప్రజలకే వదలి వేశాడు.

ఈలాంటే చిత్రాలు పోలిష్ ప్రజలను ఎంతో ఆకర్షించుతున్నాయి. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రేక్షకులను కూడా ఆకర్షించింది.

పోలిష్ స్క్రీన్ రచయితలు తమ రచన ప్రేక్షకుల ఆదరాన్ని పొందినపుడే-దానికి విలువ ఉంటుందని భావిస్తారు. పోలిష్ నిర్మాణపు యూనిట్లకు వచ్చినవన్నీ ప్రేక్షకులకు నచ్చుతాయనుకోవడం పొరపాటని వారు భావిస్తారు. ప్రేక్షకులలోని వివిధవర్గాలను వారు దృష్టిలో పెటుకొని వారు తమ రచనలు సాగిస్తారు.

పోలిష్ చిత్రాలలో ముఖ్యమైనది కళాత్మక దృష్టి ఆకట్టించే దృశ్యాలు, ప్రకృతిని ఎంతో చక్కగా వాడుకోవడం, నిండైనసెట్టు, మానవకోలమానంతో నిర్మించిన సెట్టు పరికరాలు, డ్రెస్సులు, అందరికీ అర్థమయ్యే ఆధునిక చిహ్నాలు వీనిని ఎంతో పొందికగా డైరెక్టర్లు, కెమేరామాన్‌లు వాడుకొంటున్నారు.

కాని, వాటికి ఒక సాంఘిక ప్రయోజనం—పోలిష్టు సమాజాభివృద్ధికి తోడ్పడాలి. అదే పోలిష్ ఫిలిం పరిశ్రమ ఆదర్శం.

ఆనందం, వికాసం కోసం పోలిష్ ప్రజలు చలన చిత్రాలపై ఆధారపడుతున్నారు. ఫీచర్ చిత్రాలను వారు నవలలుగా భావిస్తున్నారు.

పోలెండులో 1959 లో 20 కోట్ల మంది ప్రేక్షకులు చిత్రాలు చూశారు. 4 కోట్ల జనసంఖ్యగల దేశంలో ప్రతి పౌరుడు పరాధీన సంవత్సరానికి 5 చిత్రాలు చూస్తాడన్నమాట.

ప్రేక్షకులు

నవలను చదివే వ్యక్తి పుస్తకం అన్న ధోరణితోనూ, నాటకం చూచే ప్రేక్షకుడు స్టేజికి ఉండే హద్దులను (Limitations & Convictions) గుర్తించుకుంటాడు. కాని చలనచిత్ర ప్రేక్షకుడుమాత్రం జీవిత స్వరూపం చిత్రంలో చూడాలనుకుంటాడు. వయస్సు పరిపక్వత, స్త్రీపురుష భేదం మొదలైన హంగులు కొంతవరకు ప్రేక్షకుల అభిరుచిని నిర్ణయించినా మొత్తం ప్రేక్షకులను 4 తరగతులుగా విభజించవచ్చు.

ప్రేక్షకుడు తన జీవితి స్వరూపానికి దగ్గరగావుండే చిత్రాలను అభిమానంతో చూస్తాడు. ఉదాహరణకు: గత యుద్ధంలో జరిగిన హింసాకాండలో అతిడుకన్న, విన్న వాటికి దగ్గరగాఉన్న విషయాలను దూచినంత ఆవ్యాయంగా ఇతర విషయాలు చూడడు.

ప్రేక్షకుడు వెండి తెరను-ప్రపంచాన్ని మానవజీవాన్ని అర్థం చేసుకోవటానికి విలువైన స్థలంగా భావిస్తాడు. తనకు అవకాశంలేక చూడని వాని నివెండి తెరపై చూడాలనుకుంటాడు. ఇతరదేశాల అలవాట్లు, చరిత్ర, వింతలు, విశేషాలు చూడాలనుకుంటాడు. డాక్యుమెంటరీ చిత్రాలను పూర్తిచిత్రంతో పాటు చూపితే ఆనందిస్తాడు.

కొందరు ప్రేక్షకులు చలనచిత్రాలను వారి ఊహాసౌధాలకు తీసుకుపోయే వాహనంగా భావిస్తారు. అది తప్పుగా భావించేకంటే, మనిషి మన స్వత్వంలో వున్న స్వభావంగా దాన్ని గుర్తించి మంచి మార్గాలలో పెట్టాలి. కొందరు ప్రేక్షకులు ముఖ్యంగా నగరాలలో వారు చిత్రాలు వారికి విశ్రాంతి నిచ్చేవి మనస్సుకు శాంతి నిచ్చేవిగా ఉండాలని భావిస్తారు. అలాంటి ప్రేక్షకులు వాస్తవానికి-వెండి తెరకు చాలదూరం ఉండాలంటారు. దీనిని క్యాపిటలిస్టు దేశాలలో పూర్తిగా వాడుకొంటున్నారు.

క్యాపిటలిస్టు దేశాలలో జరిగే 'అడ్వెంచర్' చిత్రాలు, డిటెక్టివ్ చిత్రాలు సాంఘిక ప్రయోజనంగాట అలాఉంచి, అభిరుచులు మారిపోతున్న ఈ పరిస్థితులలో ఉపయోగంలేదని, కళాత్మకదృష్టి. ఫిలిం మేధావులలో లోపించేటట్లు చేస్తాయని పోలిష్ ప్రముఖులు భావిస్తున్నారు.

పోలిష్ చిత్రాలలో ముఖ్యమైనది కళాత్మక దృష్టి ఆకట్టించే దృశ్యాలు, ప్రకృతిని ఎంతో చక్కగా వాడుకోవడం, నిండైనసెట్టు, మానవకోలమానంతో నిర్మించిన సెట్టు పరికరాలు, డ్రెస్సులు, అందరికీ అర్థమయ్యే ఆధునిక చిహ్నాలు వీనిని ఎంతో పొందికగా డైరెక్టర్లు, కెమేరామాన్‌లు వాడుకొంటున్నారు.

'యాషెస్ అండ్ డైమండ్స్' అనే చిత్రంలో ఒక సన్నివేశం.

లుముంబా కుమళ్లీ కారాగారవాసం: పునర్విముక్తికై ప్రజల ప్రయత్నం

రాజధానినుంచి కార్లలో ధిస్విల్లీకి యాత్ర

దయాళ్ పై కాంగో కినుక

వెంటనే వెనక్కు పిలిపించాలని సమితికి కసవుబు విజ్ఞప్తి

లియోపాల్డ్‌విల్లీ, జనవరి 15: కాంగోలో సమితి ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక ప్రతినిధిగా ఉంటున్న శ్రీ రాజేశ్వరదయాళ్‌ను తక్షణం తమ దేశంనుంచి తొలగించాలని కాంగో ప్రభుత్వం నిన్న సమితిని కోరిందని, కాంగో పాలకమండలి అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ కాసావుబు నేడు ప్రకటించారు. కాంగోలో శాంతిభద్రతల విచ్ఛిత్తికి కొంతవరకూ దయాళ్ కారకుడనీ, కాంగో ప్రభుత్వం ఒక అభియోగం వేసింది.

సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్‌కు కాంగో అధ్యక్షుడు శ్రీ కసవుబు కాంగోనుంచి దయాళ్‌ను వెనక్కు పిలిపించాలని కోరుతూ నిన్న ఒక ఉత్తరం వ్రాశారట. అయితే తక్షణం పిలిపించాలన్నారటేగాని, దాని గడువు నిర్ణయించలేదట. సమితి సైన్యాలతో తమ ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారట.

కాంగోలో శాంతిభద్రతలను సమితి కాపాడలేక పోవడానికి కొంతవరకూ శ్రీ దయాళ్ బాధ్యుడని, కసవుబు ఆరోపించారు.

సమితి ఉదాసీన వైఖరి అవలంబించడం, లుముంబాకు బలంగల ప్రాంతాలలో హత్యాకాండకు ముద్దకు ఇవ్వడంగాక మరేమీ కాదని కాంగో అధ్యక్షుడు ఈ లేఖలో వ్రాశాడట.

అధ్యక్షుడు కసవుబు వ్రాసిన ఈ లేఖ దయాళ్ అంటే కాంగో ప్రజలలో ప్రబలిన అసహ్యానికి నిదర్శనం అని బొంబాకో అన్నారు. న్యూయార్కులోని సమితి ప్రధాన కార్యాలయంలో విచారించగా కసవుబునుంచి ఇంకా ఎలాంటి ఉత్తరం రాలేదని తెలిసింది.

బాన్, జనవరి 11: యూరోపులోని ఆర్థిక వ్యవహారాల భారత కమీషనర్, జనరల్ శ్రీటి. స్వామినాథన్, జనవరి 18న బాన్‌కు వెళ్ళి, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాధికారులతో కొన్ని అధికార వ్యవహారాలు చర్చిస్తారు.

లోని ప్రధాని లుముంబాతో మాట్లాడి, కాంగో అంతరంగిక తగాదాల పరిష్కారానికి పంకల్పించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏ పక్షాల పై పాల్గొంటావుఅని ఆయన్ను అడిగారు. పిరితర్పుల పర్యవసానం ఏమైందీ తెలిసినదు. తిరుగుబాటు పంక్షేపించుకుని, అధికారుల ఆజ్ఞలలోబడి వర్తించడానికి ఒప్పుకోగానే, సైనికులు, లుముంబాను ఆయన శిబిరంలోకి పంపారు.

ఇక్కడ పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా ఉందనీ, అల్లరిమూకలకు కారణం, ఆఫీసర్లకు, సైనికులకు అభిప్రాయభేదా లేర్పడటమేనని కర్నల్ మొబుటూ అన్నారు. హా రీశిబిరంలో ఇంకగొడవ జరిగినా పట్టణంలో ఏఅల్లరి లేక మామూలుగానే ఉంది.

ఇది ఇట్లావుండగా లుముంబా అనుయాయులు ఆయనను విడుదల చేయించడానికై యీవారాంతంలో బ్రహ్మాండంగా ప్రదర్శనలు జరపాలని పన్నాహాలు చేస్తున్నారు.

పొన్లి లీనుంచి (లుముంబాకు బలంగల కీరియంబేల్ రాష్ట్ర రాజధాని) అధికారులు, సైనికులు, కొన్నాట్లుగా లారీలలో రహస్యంగా లియోపాల్డ్‌విల్లీకి చేరుతున్నారని, బాళ్ళ వంట ఆయుధాలు, సైనికదుస్తులుకూడా తెస్తున్నారని తెలిసింది. రక్షణాధికారులు లుముంబాను విడిచిపెట్టకపోతే రక్షపాతం, తీవ్రసంక్షోభం నివారించడం కష్టమని ప్రభుత్వానికి వత్తిచెప్పడానికి ప్రయత్నిస్తున్నారు.



కృష్ణా గోదావరి జలాల తగవు తేల్చడానికి కేంద్ర పూనిక

హైదరాబాదులో నేడే చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 14: కృష్ణా, గోదావరి నదీజలాల పంపిణీ విషయమై ఆంధ్ర, మహారాష్ట్రల మధ్య ఏర్పడిన వివాదంను సంప్రతింపులద్వారా పరిష్కారం కుదిర్చేందుకు కేంద్రప్రభుత్వం తమ ప్రయత్నాలను కొనసాగిస్తుందని నేడిక్కడ తెలిసింది.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కాజీ మహమ్మద్ ఇబ్రహీం, ఉప మంత్రి శ్రీ జె. యల్. కాథీ 'కుంగు ప్రాజెక్టు'కు వెడుతూ ఈ నెల 16 న (రేపు) హైదరాబాద్ లో ఈ విషయమై ఆంధ్రప్రభుత్వ ప్రతినిధులతో సంప్రతిస్తారు.

"ప్రత్యక్ష సంప్రతింపులద్వారా కొనసాగే మధ్యవర్తిత్వం ద్వారా కొని సమరస పరిష్కారం తగురకపోతే మహారాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును కోరగలదు" అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి యశ్వంతరావు తమ ప్రభుత్వ అభిమతిని పునరుద్ఘాటిస్తూ ప్రకటించడంతో ఈ సమస్య మరల బయటికొచ్చింది.

ఉభయ రాష్ట్రాలమధ్య ఎలాంటి ఘర్షణ ఏర్పడకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వం వాంఛిస్తున్నట్లు తెలుస్తున్నది. నదీజలాల సంపిణీ సమస్య పరిష్కారానికి విచారణ సంఘాన్ని నియమించటానికి ఎలాటి న్యాయ సంబంధమైన అవరోధాలు లేనప్పటికీ, విచారణ సంఘంను కేంద్రం నియమించకుండా వుండటానికి, ఉభయ రాష్ట్రాలమధ్య ఘర్షణ లేకుండా చూడాలనుకోవటమే కారణము. కృష్ణా గోదావరి నగుల మీరులు నీటిపై మైనార్-లాంటి ఆంధ్ర వారును రాష్ట్రాలకు కూడా తమ వాటా నీటిని కోరే హక్కు వున్నదని సూచించబడినది.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖపై రెండు నగుల జలాధారాలు, అందుకు సంబంధించిన విషయాలు సాంకేతిక వివరాలు సేకరిస్తున్నది.

రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణదృష్ట్యా ఈ నదీజలాల కేటాయింపుల విషయంలో స్వల్పమైన సర్దుబాటు చేసేందుకు ఆంధ్రప్రభుత్వ సంప్రదించిన విధంగా వున్నదని విశ్వసించబడుతున్నది. కాని పునః పరిశీలనకు అంగీకరించినగు.

తారాసింగ్ సభలో ప్రేక్షకుల నిరసన

ఫిరోజ్‌పూర్, జనవరి 14: అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్, ఇక్కడికి 50 మైళ్ళ దూరంలోవున్న ముక్తసర్‌లో జరిగిన బహిరంగసభలో చేసిన ప్రసంగానికి నిరసనగా ప్రేక్షకులు వెళ్ళిపోవడంతో తన ఉపన్యాసాన్ని విరమించవలసి వచ్చింది

సాలీనా జరిగే మాఘఉత్సవం సందర్భంలో మాస్టర్ తారాసింగ్ ఇక్కడ అకాలీసభలో ప్రసంగిస్తూ తాను ఏపరిస్థితుల్లో జైలునుంచి విడుదలఅయింది, అతర్వాత ఏమిచేస్తున్నదీ వివరించి, ప్రభుత్వాన్ని ప్రధాని నెహ్రూను విమర్శిస్తూ కొన్ని మాటలు అనడంతో దాదాపు నాలుగువేలు గావున్న ప్రేక్షకులందరూ ఒక్కుమ్మడిగా ఆయన ప్రసంగం వినడానికి నిరాకరించి, సభనుంచి వెళ్ళిపోవడం ప్రారంభించారు.

"ఏ సమ్మర్ ప్లేస్"

సంక్రాంతికి చెన్నపట్టణంలో విడుదలయిన ఆంగ్ల (హాలీవుడ్) చిత్రం "ఏ సమ్మర్ ప్లేస్" ను గత సోమవారం నాడు ఉదయం సాహీనీస్ సినిమాలో పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా చూపారు.

వేసవి గుడుసులనుంచి తప్పించుకొని నేదీతీర్చుకొనేందుకు సత్రంకంటే స్థలంలో వివాహం చేసుకోకుండా దాంపత్యజీవితం గడపడం, తత్ఫలితముగా కలిగే సంతానం ప్రేమబాటలో దుర్కొనే అవరోధాలు వార్నర్ బ్రదర్స్ వారియొక్క కలర్ చిత్రం చూపుతుంది. కథ వాతావరణం భారతీయులకు ఎక్కిట్టుగా కనిపించినా సముద్రదృశ్యాలు, కుమారి సాండీ డీ నటన ఆహ్లాదం కలిగిస్తవి. శ్రీ ప్రాండింగ్ ఛాయాగ్రహణం యోతియినా మెచ్చదగింది. ఈ చిత్రానికి రచయిత, దర్శకుడు, నిర్మాత శ్రీ జెల్మెర్ డెబ్స్.

"ది జయంట్ ఆఫ్ మారథన్"

చెన్నపట్టణంలో సంక్రాంతి పండుగకు విడుదలకానున్న "ది జయంట్ ఆఫ్ మారథన్" చిత్రాన్ని గత బుధవారం నాడు ఓడియన్ థియేటర్‌లో పత్రికా ప్రతినిధులకు ప్రత్యేకంగా ప్రదర్శించారు.

క్రీస్తుపూర్వం 490 లో గ్రీసులో జరిగిన ఒలింపిక్ క్రీడా విజేతీ ఏథెన్సను పర్షియనుల దుటడినుంచి గడ్డించిన వీర రిపబ్రధాన గాథను ఈ ఇటలీ-ఫ్రాన్సు సంయుక్త నిర్మాణ చిత్రం చిత్రిస్తుంది.

ఆ ఎథ్లెట్ మారథన్ మైదానాల నుంచి ఏథెన్సుకు పరుగిడి గ్రీకు వీరుల సహాయంతో పర్షియనులను పల్లీలు కొట్టించారు. అనుదూరపరుగుజ్ఞాపకార్థం ఆధునిక ఒలింపిక్ పోటీలలో మారథన్ పందెం నిర్వహిస్తున్నారు.

డ్యాలీ స్కోపులోను, ఈస్ట్‌మన్ కలర్‌లోను భారీవిస్తున నిర్మించిన ఈ ఆంగ్ల చిత్రంలో "హెర్క్యులస్" "గోలియత్ అండ్ ది బార్బేరియన్స్", "నటుడు," విశ్వశ్రీ" అయిన శ్రీ స్టీవ్ రీవ్స్ (అమెరికా), ఫ్రాంచిశారా మెలిన్ డెమన్ కాథెట్, ఇటాలియన్ తారలు కొన్ని ముఖ్య భూమికలు వహించారు.

భూ, జలయుద్ధాలు నిక్కనాచి, నిండుబడి కథాబలం గలిగావున్న ఈ చిత్రానికి శ్రీ జాక్వెస్ టర్నర్ దర్శకుడు. ఛాయాగ్రాహకుడు జాకా.

నర్సు ఇంక బాధపడలేదు



కొద్ది మోతాదులతో గీతకు కొట్టి చతులయందు కొప్పులుంజేసి. ఆమె ఆస్పత్రిలో తన ఉద్యోగాన్ని కొదులుకోవలసి వచ్చేటట్లయింది. అప్పుడు ఆమెకు క్రుషన్ సాల్ట్సు సేవించమని సలహా లభించింది. క్రుషన్ త్వరలో ఆమె శరీర ప్రకృతియందు గల విమర్శితమైన పనికిమాలిన పదార్థమును తొలగించి వేసినది. కొప్పులు మంత్రశక్తివలె మాయమై పోయినవి. ఇప్పుడు గీత మంచి ఆరోగ్యంతో చురుకుగా నున్నది. ప్రతివారితో పెద్ద చిరునవ్వు చూపుచూ ఉత్సాహంగా వున్నది. ఆమెవలె చేయండి. మీరు మంచి ఆరోగ్యంతో బలంగా నుండుటకు ప్రతిరోజూ క్రుషన్ సేవించండి.

క్రుషన్ సాల్ట్సు కెమిస్టు లందరివద్ద, అన్ని స్టోరులలోను దొరుకును.





టెండరు నోటీసు

1-1-1961 తేదీనుండి 30-6-61 తేదీ వరకుఅగు ఆరు నెలల కాలములో నిలువ కాబడు ప్రత్తి, నూలు వస్త్రములను ప్రతి నెల ఖాళీ చేయు పద్ధతిమీద కొనుటకు క్రింది సంతకముదారుచే సీలు చేయబడిన టెండర్లు కోరడమైనది. సరుకు మొత్తం జగ్గరాల వివరములను క్రింది సంతకం కాబడుండి స్వయముగా గాని, లేక పోస్టుద్వారాగాని తెలుసుకొనవచ్చును. టెండర్లు తీసికొనుటకు ఆఖరు తేది 15-2-1961.

(సం) ఎమ్. శ. రామారావు,
జనరల్ మేనేజరు,
శ్రీ ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, గుంటూరు.

టెండరు నోటీసు

1-7-60 తేదీనుండి 31-12-60 తేదీ వరకు నిలువఉన్న ప్రత్తి, నూలు వస్త్రములను కొనుటకు క్రింది సంతకముదారుచే సీలుచేయబడిన టెండర్లు కోరడమైనది. టెండర్లను తీసికొనుటకు ఆఖరు తేది 15-2-61.

. ప్రింటుచేయబడిన టెండరు ఫారములు కావలసినవారు ఫారం 1 టికిరు. 0-50 న.పైసలను చెల్లించి, పనిచేయు యే దినమునందైనను ఉ॥ 10 గంటలనుండి సా॥ 5 గంటల లోపల పొందవచ్చును.

(సం) ఎమ్. శ. రామారావు,
జనరల్ మేనేజరు,
శ్రీ ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, గుంటూరు.

టిట్ టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైవేస్ డిపార్టుమెంట్

విజయవాడ హైవేస్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయములో 10-2-61 తేదీ సాయంకాలము 8 గంటల వరకు 1961-62 వ సంవత్సరములో రహదారుల సంరక్షణ పనులకుగాను సీలు చేసిన టెండర్లు తీసికొనబడును. ఆ రోజున సే సాయంత్రం 8-30 గం. లకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూలు ది. 6-2-1961 నుండి మి 9-2-1961 వరకు కార్యాలయము పనిచేయు కాలములో దరఖాస్తు పెట్టిన వారికి ఖరీదుకు ఇవ్వబడును. ఈ సొమ్ము రుట్టిపరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు. ఇతర విషయములు కార్యాలయములలో పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

సం. పి. నారాయణ్
హైవేస్, విజయవాడ, స్పెషల్ డివిజను

ది కే. సి. పి. లిమిటెడ్

88, మౌంట్ రోడ్, మద్రాసు-6

కృష్ణాజిల్లా, యాకమూరుకు చెందిన శ్రీ రత్తా రెడ్డి కుమారుడైన శ్రీ గాడి లింగారెడ్డికి చెందిన 7½% పన్నులేని సాధారణ షేరు—4062 నుండి 4063 నెంబర్లుగల 100 రూపాయల సర్టిఫికేట్లును, 17518 నుండి 17522 నెంబర్లుగల రు 10 డెబెంచర్లు వాటా సర్టిఫికేట్లును పోయినవని నోటీసు వచ్చినందున, ఈ తేదీనుండి ఒక నెలలోపల యెట్టి ఆక్షేపణలు అందుకోనియెడల, సదరు వాటాలకు భర్తీగా కంపెనీవారు 10 రూపాయలు విలువగల 25 యిన్కిటీ వాటాల కొత్త సర్టిఫికేట్లను ఇవ్వగలరు.

ఫార్ కే. సి. పి. లిమిటెడ్
ఫార్ వి. రామకృష్ణ సన్స్ (ప్రై) లి॥
ఎం. వి. రావు,
మేనేజింగ్ డైరెక్టర్ & ఏజెంట్లు.
11-1-61. మద్రాసు.

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, రాజవోలు తాలూకా, పాశర్లపూడిలంక గ్రామ కాపరస్తులు (1) పెదమల్లునరశింహ్వం (2) బాపిరాజు (3) రామారావు (4) నరశింహ్వారావు (5) విశ్వనాథం గార్లము పెదమల్లు సూర్యయ్య పన్సు అను పేరతో జాయింటు పార్టనరుషిప్పు వ్యాపారం ది 28-10-1960 తేదీ వరకూ జరిగించినాము అంతవరకూ మా వ్యాపారంలో పాశర్లపూడిలంక గ్రామ కాపరస్తులు పెదమల్లు సత్యనారాయణమూర్తి గారి కుమారుడు సూర్య ప్రకాశరావు గుమాస్తాగా పనిచేసెను. అంతటినుంచి వారిని గుమాస్తా పదవినుండి తగ్గించబడైనది. ఆ కారణ్యము చేతను సదరు పెదమల్లు సూర్యప్రకాశరావు మా యొక్క నాఖరీలో లేదనిన్నీ, మాకు రావలసిన సొమ్ములు మే మిన్నీ వారికి వసూలు యివ్వవద్దనిన్నీ, ఈ తిరుపున వారితో యెవ్వరూ వ్యవహారిం చవద్దనిన్నీ, అట్లు వ్యవహరించిన వారు నష్టపోవుదురనిన్నీ యింగుమూలముగా తెలియజేయుడైనది.

పెదమల్లు బాపిరాజు
పెదమల్లు రామారావు
పెదమల్లు నరసింహారావు
పెదమల్లు విశ్వనాథం

భారతభూభాగం మీదుగా బర్మా-చైనాల సరిహద్దు: 8 మైళ్లు కాజేయాలని ఎత్తు

ఉభయ దేశాలకు ఢిల్లీ అధిక్షేపణ

న్యూఢిల్లీ, జనవరి 14: చైనా బర్మాల పశ్చిమ సరిహద్దును, భారత సరిహద్దు అయిన మెక్‌మహాన్ శ్రేణికి ఎనిమిదిమైళ్లు లో తట్టున చూపుతూ చైనా-బర్మా సరిహద్దు ఒడంబడికకు ఒక దేశ పటాన్ని జతచేసినందుకుగాను భారత దేశం, బర్మా—చైనా ప్రభుత్వాలకు అధిక్షేపణ తెలియజేసినట్లు అధికారవర్గంవారొకరు నేడిక్కడ వెల్లడించారు.

రెండు విషయాలను పురస్కరించుకొని భారతదేశం ఈ ఆక్షేపణ తెలియజేసింది. మొదటిది ఈ దేశపటంలో చూపిన సరిహద్దు నిర్ణయం కేవలం తప్పు. రెండవది - చైనా, బర్మా ప్రభుత్వాలు తమ సరిహద్దును నిర్ణయించుకోటానికి ఒక ఒడంబడిక కుదుర్చుకొనటంలో మరొకరి భూభాగాన్ని ఈ విధంగా చిత్రీకరించటం తగదు.

భారతదేశం, చైనా, బర్మాల పశ్చిమ సరిహద్దు ఎక్కడఉన్నదీ ఈ చైనా బర్మా ఒడంబడిక స్పష్టం చేయలేదు. చైనా, భారతదేశాల సరిహద్దు వివాదం మూలంగా ఈ విషయాన్ని ఇట్లా అనిశ్చితంగా విడిచిపెట్టటం జరిగిందని బర్మా ప్రధాని ఊ నూ ఈ నెలారంభంలో పార్లమెంటులో ప్రసంగిస్తూ పేర్కొని ఉన్నారు. ఈ పనిని బుద్ధిపూర్వకంగా కావాలని చేసినట్లుగూడా ఆయన వివరించేసి ఉన్నారు.

ఈ ఒడంబడికకు అనుబంధంగా చేర్చిన దేశపటంలో చైనా బర్మాల పశ్చిమ సరిహద్దు, మెక్‌మహాన్ శ్రేణి మీద గల భారతి, బర్మా, చైనాల సరిహద్దుల తూర్పుస్థానానికి సుమారు ఎనిమిదిమైళ్లు దక్షిణంగాఉన్న దీఫన్ లోయ వద్ద అంతమైంది 'ఈ ఒడంబడిక అమోదం పొందటానికి కొన్నివారాల క్రితమే బర్మా ప్రధాని స్వయంగా ఈ విషయాన్ని భారతదేశానికి తెలియబరచి ఉన్నప్పటికీ, అప్పట్లో ఈవిధంగా నిరసన తెలియజేయటానికి అవకాశం లేకపోయిందని వీరు సూచించారు. ఈ అంశంపై తన దృక్పథం ఏమిటో భారత ప్రభుత్వం, బర్మా పథానికి, చైనాప్రభుత్వానికి అంతకు ముందే తెలియజేసిఉంది. బర్మా పార్లమెంటులో ఊ నూ చేసిన ప్రసంగానికి అనుగుణంగా బర్మా సమాధానం ఉంటుందని అనుకుంటున్నారు.

సరిహద్దు వివాదంపై భారతప్రభుత్వ వాదానికి ఇది ఏవిధంగాను ప్రతిబంధకం కాదనీ, లేదా చైనా వాదాన్ని బర్మా అమోదించినట్లు ఇది స్ఫురింపజేయదనీ బర్మా ప్రధాని ఊనూ బర్మా పార్లమెంటులో వివరించేసి ఉన్నారు.

చైనా సమాధానం ఇంకా అందలేదు. భారతదేశం తెలిపిన అధిక్షేపణల లోని ఆంతర్యం ఏమిటో అధికారవర్గం వారు ఈవిధంగా సూచించారు.

చైనా భారత సరిహద్దు అయిన మెక్‌మహాన్ శ్రేణిని ఏమాత్రం మార్పు చేసినా భారతదేశం ఆమోదించదన్న తన వాదాన్ని లిఖితపూర్వకంగా స్పష్టపరిచి చేయటమే ఈ అధిక్షేపణ యొక్క ఆశయమైనట్లు వీరు వివరించారు.

పేక్ అబ్దుల్లా విడుదల వార్త

అబద్ధమని కాశ్మీర్ ప్రభుత్వ ఖండన

జమ్మూ, జనవరి 14: షేక్ మహమ్మద్ అబ్దుల్లా, యితరులపై ప్రత్యేక మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుపరచిన కేసు ఉపసంహరించుకోబడుతుందని, షేక్ అబ్దుల్లా ఫిబ్రవరిలో విడుదల చేయబడుతాడని స్థానిక పత్రికలు ప్రకటించినవార్త ఆధార రహితము అబద్ధమని కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఖండించింది.

న్యూయార్క్‌లో త్యాగరాయ వర్ధంతి

న్యూయార్క్, జనవరి 14: న్యూయార్క్‌లోని భారతీయులు (దక్షిణాదివారు) శ్రీ త్యాగరాయ వర్ధంతుత్సవం జరిపారు. నమితి ప్రత్యేక నిధి అసోషియేట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సి.జి. నరసింహ, పుత్సవంలో పాల్గొని శ్రీ త్యాగరాజు సందేశంపై ఉపన్యసించారు.

లావోస్ సమస్య

ఆసియాలోని కమ్యూనిస్టు వ్యతిరేక దేశాల సమావేశం

మనిలా, జనవరి 14: ఈ నెల 18, 19 న ఆసియాలోని 4 కమ్యూనిస్టు వ్యతిరేక దేశాల (ఫిలిప్పీన్స్, కొమింటాంగ్ చైనా, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నామ్) విదేశాంగ మంత్రుల సమావేశం యిక్కడ జరుగుతుందని నేటిరాత్రి ఫిలిప్పీన్స్ విదేశాంగశాఖ లాంఛనంగా ప్రకటించింది.

"ఈ దేశం శ్రేయస్సుకు హానికరమైన విషయాలపై పరస్పరం ఒకరి అభిప్రాయాలనొకరు తెలుసుకుంటారు. 16, 17 న ఫిలిప్పీన్సు, థాయిలాండ్‌ల విదేశాంగ మంత్రులు సమావేశమవుతారు. మలయా, పాకిస్తాన్, ఫిలిప్పీన్సులమధ్య పిలైన తేదీని సంప్రతింపులు జరుగుతవి. సంప్రతింపుల నిర్ణయాన్ని అమోదానికి వుంచడము జరుగుతుంది" అని ప్రకటనలో పేర్కొనబడింది.

లావోస్‌లో ఏర్పడిన క్లిష్టస్థితి, కమ్యూనిస్టు చైనా గురించే విషయంలో బహుశః క్రొత్త పంథాను అవలంబించే కెన్నెడీ ప్రభుత్వం అమెరికాలో ప్రారంభమయ్యేరోజ్యా, ఈ సమావేశాలు ఏర్పాటు చేయబడుతున్నవని పరిశీలకులు భావించారు.

విశ్వవిద్యాలయాల గ్రాంట్లు సంఘం సాధించిన అభివృద్ధి

శ్రీ చింతామణి దేశముఖ్ సంతృప్తి: అధ్యక్ష పదవినుండి విరమణ

న్యూఢిల్లీ, జనవరి 14: "గత కొద్ది ఏండ్లలో విశ్వవిద్యాలయ విరాళాలసంఘం ఉన్నతవిద్యా ప్రమాణాలను అభివృద్ధి పరచేందుకు కృషిచేసింది. అందుకుగాను చాలా సంస్కరణలు సక్రమ పంథాలో అమలుపరచింది" అని శ్రీ సి. డి. దేశముఖ్ నేడిక్కడ చెప్పారు.

"మా కృషి ఫలించినదని నేను, సహచరులు (సంఘ సభ్యులు) భావిస్తున్నాము. కాని యిని భవిష్యత్‌లో నిర్ణయించాల్సిన విషయాలు"అన్నారు.

విశ్వవిద్యాలయ విరాళాల సంఘాధ్యక్ష పదవీ విరమణ చేసిన వెంటనే, అరుగు అంతర్జాతీయ విరాళాలసంఘ కార్యాలయ భవనానికి శంకుస్థాపన జరుపుతూ శ్రీ దేశముఖ్ ఇలా చెప్పారు:

"నియమనిబంధనలు క్రమపరచడమే కాకుండా, కొన్ని ప్రాథమిక విధులను కూడా విరాళాల సంఘం" నిర్వహించవలసి వుండినది. సామాన్యంగా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల కుండవలసిన విద్యార్హతలు లాంటి విషయాల్లో, అవసరమైనప్పుడు మాత్రమే పై అధికారాలను విరాళాలసంఘం (నా అధ్యక్షతను) ఉపయోగించింది. చాల యితర అధికారాలు సాంతంగా వినియోగించబడినవి. విరాళాలసంఘం, తన ప్రణాళికలను అమలుజరుపుటకు ముఖ్యంగా 'పచ్చిచెప్పటం'పై ఆధారపడింది. ఈ విధంగా విరాళాలసంఘం విశ్వవిద్యాలయాలకు స్నేహితుడుగాను, సలహాదారుగాను పనిచేస్తున్నది."

"తన పాత్ర నిర్వహణలోను, కేంద్రము, పార్లమెంటు వుంచిన బాధ్యతల నిర్వహణలో విశ్వవిద్యాలయ విరాళాల సంఘం ఎంతవరకు కృతకృత్యత పొందనది భవిష్యత్తే నిర్ణయించవలసివుంది".

మంత్రిత్వశాఖలు, యితర ప్రభుత్వ వ్యవస్థలనుండి విరాళాల సంఘానికి సహాయ సహకారాలు లభ్యమయ్యాయి. విరాళాల సంఘంపై వుంచిన బాధ్యతలను తృప్తికరంగా నిర్వహించేందుకు సంఘ సభ్యులందరూ శక్తివంచన లేకుండా కృషిచేశారు. క్రొత్త భవనానికి నేడు శంకుస్థాపన చేయడంతో, విశ్వవిద్యాలయ విరాళాలసంఘానికి నిజంగా మంచి పునాది వేసివేశానని భావిస్తున్నాను" శంకుస్థాపనోత్సవానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి డా॥ శ్రీ మా లి, ప్రముఖ విద్యావేత్తలు హాజరయ్యారు. 6 అంతస్థుల భవన నిర్మాణానికి రు. 16 లక్షల ఖర్చు అంచనా వేశారు. ఒక ఏడాదిలో నిర్మాణం పూర్తవుతుందని భావించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ వి. యస్. కృష్ణ విశ్వవిద్యాలయ విరాళాల సంఘాధ్యక్ష పదవి స్వీకరించారు.

డాక్టరు కె. ఆనందాచార్య నిన్న యిక్కడ జరిగిన రెడ్ అండ్ వైట్ క్లబ్ వార్షిక సభలో అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఎన్నికయిన యితరులు :—శ్రీ ఆర్. శ్రీశైలం, ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. శంకరరావు కార్యదర్శి, శ్రీ టి. సుందరం కోశాధికారి.

మద్రాసు రాష్ట్రానికి ఉక్కుప్యాకరీ మంజూరు

నైవేలీలో ఏర్పరచే సూచన: 3 వ ప్రణాళికలో 25 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, జనవరి 14: తతీయ ప్రణాళికా కాలంలో దక్షిణాదిన ఒక ఉక్కు కర్మాగార స్థాపనకు మద్రాస్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం అంగీకరించినదని నేడిక్కడ తెలిసింది. ఈ ఉక్కు కర్మాగారం 'నైవేలీ'లో నెలకొల్పబడవచ్చు.

మూడవ ప్రణాళికలో ఇందుకుగాను రు. 25 కోట్లు ప్రణాళికా సంఘం కేటాయించిందని మద్రాసురాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

మద్రాసు రాష్ట్రానికి ఉద్దేశించిన రు. 291 కోట్ల ప్రణాళికా వ్యయాన్ని జాతీయ అభివృద్ధిమండలి నేడిక్కడ ధృవపరచింది. అభివృద్ధిమండల సమావేశం చేటిలో ముగిసింది. నైవేలి విద్యుత్ కర్మాగార విస్తరణకు కేంద్రం చేసే సహాయం. ఉక్కు కర్మాగారానికి రు. 25 కోట్లుకాక పై రు. 291 కోట్లలో 190 కోట్లు కేంద్రం సహాయం చేస్తుంది.

"విద్యుదుత్పత్తి విషయంలో తృతీయ ప్రణాళిక అంతానికి మద్రాసురాష్ట్రము ద్వితీయంగా వుంటుంది. (1.4 మిలియన్ల కిలోవాట్లు) మహారాష్ట్రం ప్రథమంగా వుంటుంది. (1.6 మి. కి. వా) మూడవ ప్రణాళికలో కుండా రెండవదశ విద్యుత్ విస్తరణ పథకము, నైవేలి విద్యుత్ ప్రాజెక్టు, పెరుంబుదూరు విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ పథకాలుకూడా అమలు జరుపబడుతవి. తృతీయ ప్రణాళికలో విద్యుదుత్పాదక పథకాల క్రింద మద్రాసు రాష్ట్రము రు. 100 కోట్లకు పైన ఖర్చు చేస్తుంది." అని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సు బ్రహ్మణ్యం చెప్పారు.

నేటు మిశ్రమ ఉక్కు కర్మాగారం నిర్మాణానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శంకుస్థాపన చేశారు. తృతీయ ప్రణాళికా కాలంలో, పబ్లిక్ రంగంలో ఒక ఉక్కు కర్మాగారం నిర్మించటానికి ప్రభుత్వం ఉద్దేశించిందని వారు వెల్లడించేశారు. కాని ఇది మన అవసరాలకు సరిపోదు కాబట్టి ప్రయివేటు రంగంలో ప్రత్యేక ఉక్కు కర్మాగారం నెలకొల్పటానికి ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఉక్కును అధికంగా తయారుచేసి, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవటం మానుకోవాలని వారు నొక్కి చెప్పారు.

విదేశాలకు భారత సరుకుల ఎగుమతిని గూర్చి ప్రస్తావిస్తూ వారు ఉత్పత్తిలో కనీసం 25 శాతం ఎగుమతి చేయాలని చెప్పారు.

సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విదేశ దిగుమతిదారులు సరుకుల నాణ్యత, నిర్ణీత సమయంలో అందజేయటం, సంతృప్తికరమైన ధర, ఈ మూడు అంశాలపై అధిక శ్రద్ధ తీసుకుంటారు. ఈ మూడు అంశాలపైనే భారత ఎగుమతి వ్యాపారవిజయం ఆధారపడి ఉన్నదని వారు దృఢంగా చెప్పారు. భారత సరుకులు, విదేశీ సరుకులతో సమానంగానూ, చక్కని మన్నుతునకలుగాను లేకపోతే పరిశ్రమకు నష్టం కలుగుతుందని వారు చెప్పారు.

మంగుళూరులో ఉక్కు కర్మాగారం

మంగుళూరు, జనవరి 10: మంగుళూరు సమీప ప్రాంతంలో మరోచోట ఒక క్రొత్త

వచ్చే ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయంలో క్రొత్త పద్ధతి

మండలి కాంగ్రెస్ సభ్యుల అభిప్రాయాలకు ప్రాధాన్యం: రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ పథకం

హైదరాబాద్, జనవరి 13: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గము బుధవారము నాడు సమావేశమై, వచ్చే జనరల్ ఎన్నికలకు కాంగ్రెస్ తరఫున పోటీచేసే అభ్యర్థుల ఎన్నిక కార్యక్రమంను తయారుచేసి, అఖిలభారత కాంగ్రెస్ సంఘం అమోదానికి పంపింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ధరఖాస్తు ఫారాలను అచ్చువేయించి కాంగ్రెస్ తరఫున పోటీచేసే అభ్యర్థులకు జారీచేస్తుంది. ఫారములో పేర్కొనబడిన తేదీనగాని, అంతకు ముందుగాని అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి అందజెయ్యాలి.

శాసనసభకు పోటీచేసే అభ్యర్థి రు 100 లు, లోకసభకు పోటీచేసే అభ్యర్థి రు 250 లు రుసుము చెల్లించాలని నిర్ణయించారు. ఈ రుసుము వాపసు చేయబడదు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన అభ్యర్థులు సగము రుసుము పనుకబడిన తెగలకులకు చెందిన అభ్యర్థులు నాలుగింట మూడువంతులు రుసుం, చెల్లించాలి.

ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రతినిధిని ప్రదేశ్ ఎన్నికసంఘం నియమిస్తుంది. అలా నియమించబడిన ప్రతినిధి ఆ నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ సంఘాల సభ్యులు, పంచాయతీ సమితులకు చెందిన కాంగ్రెస్ పార్టీల సభ్యుల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తాడు.

నియోజకవర్గంనుండి వచ్చిన ప్రతిదరఖాస్తుఫారంకు సంబంధించిన వివరాలను ప్రతినిధి సమావేశం ముందుంచుతాడు. నిర్మొగమాటంగా చర్చించిన తరువాత అభ్యర్థిని ఎన్నికకు నిలుపవలెనా, వద్దా అనేవిషయమై సమావేశం అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షునికి ప్రతినిధి పంపుతారు. అందుకు సంబంధించిన జిల్లాకాంగ్రెసు సంఘం, ప్రదేశ్ కాంగ్రెసుసంఘం, ప్రదేశ్ ఎన్నికలసంఘాలకు ఒక్కొక్క ప్రతిని ప్రతినిధి పంపుతారు.

జిల్లాలోని ప్రదేశ్ ఎన్నికలసంఘం ప్రతినిధులందరిదగ్గరనుండి నివేదికలు అందినతరువాత జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుడు జిల్లాపరిషత్‌లోని కాంగ్రెసు పార్టీ కార్యవర్గం, జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గ సభ్యుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేస్తాడు. ఈ సంయుక్త సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ప్రతినిధి అధ్యక్షతవహిస్తారు. జిల్లాలోని ప్రదేశ్ ఎన్నికలసంఘం ప్రతినిధులందరినీ ఆహ్వానిస్తారు.

జిల్లాలో పోటీచేయదలచుకున్న అభ్యర్థులగూర్చి ఈ సమావేశంలో సభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాలను ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి, ప్రదేశ్ ఎన్నికల సంఘానికి పంపుతారు. ఇలా పంపిన అభిప్రాయాలను పై సంఘాలు పరిశీలించి, కేంద్ర ఎన్నికలసంఘానికి తమ సిఫార్సులు తుదిగా నిర్ణయిస్తవి.

కొత్త ప్రభుత్వ ఆశయాలు

శ్రీ కెనెడీ ప్రకటన

బోస్టన్, జనవరి 10: అమెరికా కొత్త ప్రభుత్వం స్వప్రయోజనాలు గల ఏ వర్గంతోనూ, వ్యక్తితోనూ ఎట్టి సంబంధం పెట్టుకోదని అధ్యక్షస్థానానికి ఎన్నిక అయిన శ్రీ జాన్ కెన్నెడీ ఉద్ఘాటించారు.

తమ స్వరాష్ట్రమైన మసాచుసెట్స్ శాసనసభలో గత రాత్రి ఉపన్యసిస్తూ ఆయన ఇట్లా అన్నారు: మా ప్రభుత్వం స్వతంత్రంగా, నిష్పాక్షికంగా వ్యవహరిస్తుంది. ఏ వ్యక్తిగానీ, వర్గానికిగానీ తన గౌరవాన్ని కుదువపెట్టదు. వ్యక్తిగత మొహమాటాలకూ, ప్రయోజనాలకూ తావివ్వదు.

ఈ రాష్ట్ర సంస్థాపనా కాలంలో మనవ పూర్వీకులు మనకు చూపిపోయిన ఆదర్శ ధర్మమార్గంలోనే ఈ శాఖల గేండ్లా మా ప్రభుత్వాన్ని నిర్వహించ తలుస్తున్నాను. భగవంతుని కృపాకటాక్షాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించగలనని నమ్ముతున్నాను.

ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడమే ప్రణాళికా లక్ష్యం

గత పదేళ్ల అభివృద్ధికి శ్రీ నందా తృప్తి: రాజధానిలో ప్రణాళిక సప్తాహ ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 13: గత పదేండ్లలో దేశం ప్రతి విషయంలోను మంచి అభివృద్ధిని సాధించింది. అని కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ చెప్పారు.

సమాచార, రేడియో ప్రసారశాఖల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన 'భారత ప్రణాళికా సప్తాహోత్సవాలకు'పారంభోత్సవంచేస్తూ శ్రీనందా యిలా చెప్పారు: "మనము చేసిన, సాధించిన దానిలో మనం తృప్తిపొందితిరాగు. ఇంకా చాలా చేయవలసి వుంది. జాతీయ పునర్నిర్మాణాభివృద్ధులు చాలవరకు ప్రజలు, దేశంలోని సంపదపై ఆధారపడి వున్నవి. దేశము ఏమి సాధించినా, అది ప్రణాళిక బద్ధమైన కృషిచేతనే దేశము చాలా త్వరితగతిని మారుతున్నది. కాని దారిద్ర్యము, నిరుద్యోగలలాంటి సమస్యల ఎదుర్కొనవలసి వున్నది. ప్రణాళిక లక్ష్యాలు దేశంలోని ప్రతి పౌరునికి తెలిస్తే ఈ సమస్యలు కులభంగా పరిష్కరింపబడుతవి.

గత పదేండ్లలో జాతీయ ఆదాయం 40% నుండి 45% కి పెరిగింది. ఇది అభివృద్ధికి మంచిచిహ్నము. మూడవప్రణాళికలో 150 లక్షల మందికి ఉద్యోగాలు చూపబడుతవని అంచనా ప్రతిపౌరునికి ప్రాథమిక జీవితావసరాలు—ఇల్లు, కూడు, గుడ్డ, విద్య—కల్పించడమే ప్రణాళిక తుది ఆశయము. 4 వ ప్రణాళికలో ప్రాథమిక జీవితావసరాలుకల్పించబడవచ్చు. దేశంను స్వయంపోషకమైనదిగా చేసేందుకు దేశంలో ఉత్పత్తిని పెంచటము చాలా ముఖ్యము."

సమాచారశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ. సి. జోషీ ఇలా చెప్పారు: "మన దేశంలాంటి ప్రజాస్వామ్య దేశంలో ప్రణాళికాభివృద్ధులకు ప్రజలు చురుకుగాను, వివేకంతోను సహకరించటం అవసరము. ప్రణాళికా లక్ష్యాలు అమలు విధానాలు, ఉద్దేశాలు, ప్రజల నిర్వహించవలసిన పాత్ర మొదలైన విషయాలు ప్రజలకు తెలియజేసేందుకు ఈ వారంలో కృషి జరుగుతుంది.

ప్రణాళికా సప్తాహం విజయవంతం కావాలని కాంక్షిస్తూ భారతరాష్ట్రపతి ఇల్లు తిరిగిరావటం మనస్సుకు కొంత ఊరట లిగిస్తున్నది." అని దేశీయాంగ మంత్రి చెప్పారు.

దండకారణ్యపథకాన్ని ప్రస్తావించి 1960 డిశంబర్ నాటికి 2 వేల నిర్వాసకుటుంబాలను తీసుకోటానికి అక్కడి అధికారులు ఏర్పాట్లు చేసిఉన్నారనీ అయితే అనుకున్నంత తృప్తికరంగా నిర్వాసులు ముందుకురాలేదనీ ఆయన తెలిపారు.

డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాని సెక్రూలు తుది సందేశాలు పంపారు.

హైదరాబాదులో ప్రణాళిక సప్తాహం

గవర్నర్ ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 14: దేశము సిరిసంపదలతో అభివృద్ధి చెందే విధంగా ప్రజలు కష్టించి కృషిచేసి, త్యాగం చెయ్యాలి. అని గవర్నర్ శ్రీ భీమసేన సచార్ నేడు ఉద్బోధించారు. ప్రణాళికా సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ శ్రీ సచార్ యిలా చెప్పారు:

"రాజకీయ స్వాతంత్ర్యమే తుది కాదు. లక్ష్యసాధనకు అది ఒక మార్గము. ఆర్థికాభివృద్ధి, అభ్యుదయాల సాధించటము లక్ష్యము. ఇప్పుడు భారత్ స్వతంత్రదేశము. భారత ప్రజలు బారి కోర్కెలను సాధించుకోగలరు. గత కొద్ది ఎండ్లలో వివిధ రంగాలలో అభివృద్ధి సాధించబడినది. అందుకు సందేహం లేదు. కాని ఇంకా గమ్యం చాలా దూరంగావుంది. దేశంలో చాలామందికి కూడు గుడ్డలులేవు. దేశాభ్యుదయ అభివృద్ధులకు ఈ తరంవారు త్యాగం చేయవలసి వచ్చింది.

దేశాభివృద్ధికి అమలు జరుపుతున్న ప్రణాళిక ప్రజల ప్రణాళికగను ప్రణాళిక విజయానికి ప్రజల సహకారం అవసరము.

రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ యం. నరసింగరావు సభికు అధ్యక్షతవహించారు. "మూడవ ప్రణాళిక అశాంతిపూరితమైనదనటం నిజంకాదు. దేశంలోని దారిద్ర్యము, రోగాలు, ప్రజల అమాయకతల నిర్మూలించడానికి ఇలాంటి ప్రణాళిక అవసరం." అని శ్రీ నరసింగరావు చెప్పారు.

"ప్రణాళికను విజయవంతంగా అమలు జరిపేందుకు ప్రజలు తమ తమ విధేయతలను విడనాడి సమైక్యతతో కృషి చేయాలి" అని మీర్ అక్బర్ అలీఖాన్ (ఎం. పి.) చెప్పారు.

విశాఖలో మరో రెండు నౌకల నిర్మాణం

కేంద్ర రవాణాశాఖ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 14: విశాఖపట్నం, హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రానికి త్వరలో రెండు నౌకల నిర్మాణానికి ఆర్డర్లు లభ్యమయ్యే అవకాశం ఉంది. వేరే రెండు ఓడల నిర్మాణానికి ఆర్డర్లు యిప్పటికే లభ్యమయ్యాయి. ఇందువల్ల నౌకానిర్మాణ కేంద్రం అవసరాలు పూర్తిగా తీరుతవి. అని రవాణాశాఖ నేడు ప్రకటించింది.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం కష్టస్థితి నెదుర్కొంటున్నదన్న వార్తల పేర్కొని రవాణాశాఖ క్రింది విధంగా ప్రకటించింది.

"పరిస్థితి అంత ఆందోళకరంగాలేదు. నియమం, ప్రకారం 1961 లో నౌకా నిర్మాణ కేంద్రం 4 నౌకలను నిర్మించాలి. ఇప్పటికే రెండు నౌకల నిర్మాణానికి ఆర్డర్లు వచ్చాయి. త్వరలో మరొక రెండు నౌకల నిర్మాణానికి ఆర్డర్లు వస్తవని భావించాగు. ఈ ఏడాదిలో 6 ఓడల నిర్మాణానికి ప్రభుత్వ సంస్థలనుండి, రెండిటికి ప్రయివేటు నౌకా కంపెనీలనుండి ఆర్డర్లు లభ్యమవుతవని కూడా భావించబడింది. ఈ ఆర్డర్ల వల్ల 1963 ఆఖరు వరకు నౌకా నిర్మాణ కేంద్రంకు పని వుంటుంది. మూడవ ప్రణాళికలో చివరి రెండేండ్లలో ఆర్డరు పొందటం కష్టమని కూడా భావించలేదు."

భాషావిషయక మౌఢ్యత్వం జాతీయైక్యతకు ప్రమాదం

తూర్పు మండలిలో పంత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 14: నేడు దేశంలో కనిపిస్తున్న భాషావిషయకమైన పట్టుదలలు జాతీయ ఐక్యతకు గొడ్డలి పెట్టుగా పరిణమించాయని దేశీయాంగమంత్రి పండిత గోవింద వల్లభపంత్ పేర్కొన్నారు.

దేశం నిలదొక్కుకొని, పురోభివృద్ధి సాధించాలంటే, ప్రజల భావైక్యతను క్రుంగదీస్తున్న శక్తి, విచ్ఛిన్నకర శక్తులను నిర్మూలించటంఅవసరమని తూర్పు ప్రాంతీయమండలి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన హెచ్చరించారు.

తమ ప్రసంగంలో పండిత పంత్ ఇంకా ఈ విధంగా తెలియజేశారు. "గత జూలైలో అస్సాంను ఊపివేసిన విషాదకర సంఘటనలు మనకందరికీ ఎంతో విచారం, ఆందోళనలను కలిగించాయి. వాటినిమనము ఒక హెచ్చరికగా పాటించాలి."

అల్పసంఖ్యాక భాషావ

భారత్‌కు వచ్చే 10 ఏళ్లలోనూ 1000 కోట్ల డాలర్ల అవసరం

సాన్ ఫ్రాన్సిస్కో, జనవరి 14: భారతదేశం స్వతంత్రమైన, ప్రజాస్వామ్యబద్ధమైన దేశంగా వుండాలంటే సాలుకు 100 కోట్ల డాలర్ల చొప్పున వచ్చే పదేళ్లు ధనికదేశాలనుంచి మొత్తం 1000 కోట్ల డాలర్లు సహాయం దానికి అత్యవసరమని భారత ఆర్థిక వ్యవహారాల కమీషనర్ జనరల్ శ్రీ బి. కె. నెహ్రూ ఇచ్చట చెప్పారు.

మొన్నను కామన్‌వెల్త్ క్లబ్బులో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో తలసరి ఆదాయం సాలుకు నూటికి 1.5 వంతులు చొప్పున ప్రస్తుతం పెరుగుతున్నదని, దీనిని నూటికి అయిదువంతులు చొప్పున పెంచివలసిన అవసరం కలదన్నారు. ఇందుకుగాను వచ్చే పది సంవత్సరాలకు మూలధనంగా 500 కోట్ల డాలర్లు అవసరమని, అందులో 400 కోట్ల డాలర్లను భారతదేశం సేకరించగలదని, మిగిలిన 100 కోట్ల డాలర్ల కోసం విదేశాలమీద ఆధారపడక తప్పదని చెప్పారు. గత పదిళ్లుగా 220 కోట్ల డాలర్లు పెట్టుబడిని భారతప్రభుత్వం పెట్టిందని, దీనివల్ల సాలుకు సగటున తలసరి ఆదాయం 69 డాలర్లనుంచి 70 డాలర్లకు పెరిగిందని కూడా శ్రీ నెహ్రూ అందినా వేసి చెప్పారు.

అమెరికాలో సాలుకు తలసరి రాబడి 2,700 డాలర్లను అందుకుంటున్నదనేదికూడా ఈ సందర్భంలో ఉదాహరించారు.

ప్రపంచంలో ఈనాడు ఆర్థికంగా అభివృద్ధిచెందిన దేశాలు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలు మినహా మిగిలిన వన్నీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన రాజకీయ వ్యవస్థలకింద ఆర్థికంగా అభివృద్ధి చెందినవనికూడా అన్నారు. "ఇన్ని కమ్యూనిస్టు దేశాలకు కావచ్చే మహా తీవ్రమైన అభివృద్ధితో మేము పోటీ చేయము. పోటీ చేయలేము" మేము పేదరికంలో వున్నా, మా వ్యక్తిస్వాతంత్ర్యాలను కాపాడుకొనదలుస్తున్నామేగాని సత్వర శీఘ్రాభివృద్ధిని కోరడంలేదు. అయితే ఇలా మేము చేయగల త్యాగానికికూడా ఒక హద్దు వుంది." అని కూడా శ్రీ నెహ్రూ పలికిస్తూ పలమైన, స్వేచ్ఛాపూరితమైన సామాజిక వ్యవస్థతో మేము ముందుకు పోవాలంటే మా అభివృద్ధి అనేది సాలుకు కనీసం నూటికి అయిదు వంతులుగా వుండాలనేది సర్వత్రా అంగీకరించారన్నారు.

బర్మాకు జపాన్ ఆర్థిక సహాయం

టోక్యో, జనవరి 14: బర్మాదేశ సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి జపాన్ ఉచిత ఆర్థికసహాయం చేయటానికి సిద్ధంగా వున్నదని, జపాన్ విదేశాంగమంత్రి, శ్రీ జెంటారో కొసాకా, బర్మారాయబారి, శ్రీ యు తున్ షెయిన్‌తో సంప్రతింపులు ముగిశాక, పత్రికా గోష్ఠిలో వెల్లడి చేశారు.

ఆనకట్టలు, ఆస్పత్రులు బాటలు, తదితర సౌకర్యాల నిర్మాణానికి ఈ సహాయం చేయదలచామని శ్రీ కొసాకా విపులీకరించారు. ఈ విషయంలో నిర్ణయాలు చేసుకోవటానికి ఒహుశా టోక్యోలో, జపాన్, బర్మా దేశాల మధ్య సంప్రతింపులు జరుగగలవని శ్రీ కొసాకా ప్రకటించారు.

ఛత్తీస్‌గఢ్ ఆరోగ్యం

అమృత్‌సర్, జనవరి 14: ఆకాలీ నాయకుడు, శ్రీ శాంత్ ఛత్తేసింగు తన వుపవాసదీక్షు విరమించి నేటికి 6 వ రోజు వారు క్రమేపీ కోలుకుంటున్నారు. వారి ఆరోగ్యం గూర్చి ఇంకా ప్రకటన అనవసరమని వైద్యులు నిర్ణయించుకున్నారు.

బాలిలో ఉత్తరాలపిట్ట: పోస్టుమన్ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 13:- పార్టీ ధర్మశాల ఆవరణలోవున్న బాలిలో సోమవారం ఉదయం ఉత్తరాలపిట్ట కనుపించిన సందర్భంలో సికింద్రాబాదు పోస్టు మాస్టరు దర్యాప్తు జరిపించిన ఫలితంగా పోస్టల్ నిబంధనల 52 సెక్షన్ ప్రకారం పోస్టుమన్ జోషెఫ్ ఆంధోనీని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కట్టను వెంటనే స్వీకరించి పోస్టుమాస్టరుకు ఒప్పగించినవిషయం తెలిసినదే.

కాంబోడియా ప్రభుత్వ రాజీనామా

ఆర్థికా పవాదు కారణం

నూమ్‌పెన్, జనవరి 15: ఒక అధికారి ప్రభుత్వనిధుల దుర్వినియోగం చేశాడనే అపవాదు వచ్చి, అలరి జరిగిన తగువాతభ్రోవెవుంగ్ నాయకత్వం వహించిన కంబోడియా ప్రభుత్వం రాజీనామా యిచ్చేందుకు నేడు నిశ్చయించింది.

పార్లమెంటు విశ్వాసరాహిత్య తీర్మానానికి కూడా వేచివుండకుండా రాజీనామా యిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

హాంచ్ వద్ద పాకిస్తాన్ కాల్పులు

బక్షీతో మీసన్ సమాలోచనలు

న్యూఢిల్లీ, జనవరి 13: రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇవల కాశ్మీరు ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహమ్మదును కలుసుకొని, ఆయనతో అరగంటసేపు సంభాషించారు.

పూంచ్ ప్రదేశంలో పాకిస్తాన్ సరిహద్దునుంచి జరిగిన కాల్పులగురించి, ఇటవల కాశ్మీరులోని సంఘటనలగురించి వీరు చర్చించి వుండవచ్చని అనుకుంటున్నారు.

తర్వాత కాశ్మీరు ప్రధాని శ్రీ గోవింద వల్లభ పంత్‌ను వారి గృహంలో కలుసుకుని కాశ్మీరులో శాంతి భద్రతల పరిస్థితిని వివరించారు.

జాతీయ అభివృద్ధిమండలి సంఘసమావేశానికి వచ్చిన కాశ్మీరు ప్రధాని మరి మూడురోజులు ఇక్కడ వుంటారు.

రవీంద్ర లలితకళా సమితి కార్యవర్గం

హైదరాబాదు, జనవరి 13: రవీంద్ర కళాసమితి, విజయవాడ సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది కార్యవర్గం 1960-61 కి ఎన్నికయింది.

అధ్యక్షులు: శ్రీనివాస చక్రవర్తి (సంపాదకులు, 'నాట్యకళ'). ఉపాధ్యక్షులు: డాక్టర్ జి. పురుషోత్తంరావు, శ్రీ కె. బసవేశ్వరరావు. కార్యదర్శులు: శ్రీ కె. రామకోటేశ్వరరావు శ్రీ ఎ. వెంకట్రామయ్య. కోశాధికారి: శ్రీ జె. వి. సుబ్బారావు, సదస్యులు ఎన్నికయ్యారు.

1961 మే 17 వ తేదీన రవీంద్ర శతజయంతి జరుపడానికి నిర్ణయించారు. టాగూరు రచనల పైన, గోష్ఠులనంపన పరుగుగా ఉపన్యాసాల సేకరణ చేసి, ఒక పుస్తకరూపంలో వెలువర్చాలని తీర్మానించారు.

అమెరికా ధాన్యం పగుమతిపై పరిమితి

బాంగ్ కాక్, జనవరి 11: అమెరికా, ఈ సంవత్సరం మొదటి 6, 7, నెలల్లో, తన ధాన్యం సరఫరాను 100,000 టన్నులకు మాత్రమే పరిమితి చేయదలచుకున్నట్లు వెల్లడి చేసింది. బాంగ్ కాక్‌లో జరిగిన సమావేశంలో అమెరికా, తాయ్‌లాండ్, వియత్‌నామ్‌లు ఈ విషయంపై చర్చలు జరిపాక, ఇటవల ఎలుకలకు సమం కలుగచేయకుండా ఈ నిర్ణయం చేయబడింది.

ప్రభుత్వరంగంలోచేర్చిన పథకాల లక్ష్యాలనుబట్టి

తృతీయ ప్రణాళిక పెట్టుబడి రు 12000 కోట్లకు హెచ్చింపు

అభివృద్ధిమండలి నిర్ణయం: అదనపు ఆదాయం అన్వేషణకు 7 గురితో ఉపసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 14: తృతీయ ప్రణాళికలో పెట్టుబడిని 10,500 కోట్ల రూపాయలనుంచి 12,000 కోట్ల రూపాయలకు పెంచాలని జాతీయాభివృద్ధి మండలివారు నేడు నిర్ణయించారు. ఇందులో ప్రభుత్వరంగానికి 8,000 కోట్లు, ప్రయివేటురంగానికి 4,000 కోట్లు ప్రత్యేకించారు.

అయితే ప్రభుత్వరంగంలోని పథకాలకు 7,500 కోట్ల రూపాయలకు మించి ఖర్చు జరగరాదన్నారు. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అదనంగా 500 కోట రూపాయలు సమీకరించినప్పుడు ఈ పరిమితిని పెంచడానికి అనువుగా పథకాలలో లక్షిస్తున్న ఉత్పత్తి కోటాలను పెచ్చుగా చూపాలని నిర్ణయించారు.

జాతీయాభివృద్ధి మండలి రెండు రోజుల సమావేశంలో చర్చల ఫలితంగా తృతీయ పంచవర్ష ప్రణాళికకు లక్షించిన పెట్టుబడులను, పబ్లిక్ రంగంలోని కోటాలను పెంచగలన్న సూచనలు కానవచ్చాయి. ఆరునెలలనాడు ప్రకటించిన చిత్తు పథకంతో పోల్చినప్పుడు, పెట్టుబడిలో నూటికి 3½ వంతులు పెచ్చు, పబ్లిక్ రంగం కోటాలలో నూటికి పదవంతులు పెంపుదల జరగవచ్చునని నేటితో సమావేశమైన ఈ మండలి సమావేశానంతరం తెలియవచ్చింది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ కలిసి ప్రభుత్వరంగంలో 7,250 కోట్లు ఖర్చు చేయవచ్చునని చిత్తుప్రణాళికలో అంచనా వేశారు. దానిని ఇప్పుడు 7,500 కోట్ల రూపాయలకు పెంచారు.

దీనితోపాటు ప్రణాళిక పరిమితిని ఇంకా పెంచారు. ప్రభుత్వపరంగా అమలు జరిగే వివిధ పథకాలకు పెట్టవలసిన పెట్టుబడి 8,000 కోట్ల రూపాయల వరకు వుండవచ్చునని అంచనా వేశారు.

ఈ విధంగా ప్రణాళికను సిద్ధపరచడంలోనే లక్షిస్తున్న పెట్టుబడికి ఉద్దేశిస్తున్న ఉత్పత్తి కోటాలకు మధ్య వ్యత్యాసాన్ని భారతి ప్రణాళికల చరిత్రలో ఇలా ప్రథమంగా చూపారని నిపుణులు భావిస్తున్నారు.

ఈ వ్యత్యాసాన్ని భర్తీ చేయడానికిగాను, అదనంగా కావలసిన మొత్తాలను ప్రణాళికను అమలు జరుపుతూనే దేశంలో సేకరించడానికి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ఉమ్మడిగా కృషి చేయగలవని ఆశిస్తున్నారు.

పొదుపుసాధించడానికి సంఘం

దేశంలో పొదుపరితనాన్ని పెంచి, తృతీయ ప్రణాళికకు అవసరమైన నిధులను పెంచడానికి సంబంధించిన అన్ని అంశాలు పరిశీలించి, జాతీయాభివృద్ధి మండలికి నివేదిక సమర్పించడానికిగాను ఈ కింది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

శ్రీయుతులు వై. బి. చవాన్ (మహారాష్ట్ర ముఖ్యమంత్రి) యం. ఎల్. సుఖాడియా (రాజస్థాన్ ముఖ్యమంత్రి) సి. సుబ్రహ్మణ్యం (మద్రాసు ఆర్థిక మంత్రి) కె. పి. త్రిపాఠి (అస్సాం ప్రణాళిక మంత్రి) శ్రీమతి తారకేశ్వరి సిన్హా (కేంద్రంలో ఆర్థిక ఉపమంత్రి) స్టేట్ బ్యాంకి ప్రతినిధి ఒకరు. ప్రణాళికలసంఘం ప్రతినిధి ఒకరు (కన్వీనరు) భీమ్ కార్యాచేపన్‌నుంచి ఒకరిని, అవసరమైన ఇతర సభ్యులను చేర్చుకొనడానికి వీరికి అధికారం మిచ్చారు.

కమిటీ తిరుగుకోవాలని కేంద్రం చేసిన సూచనను ప్రతిఘటించిన రాష్ట్రాలను సంతృప్తిపరచడానికి రాజీ మార్గంగా ప్రణాళికలో లక్షిస్తున్న పెట్టుబడి, ఆచరణలో ఉద్దేశిస్తున్న ఉత్పత్తి కోటాలు విభిన్నంగా వుండాలనే నిర్ణయం జరిగింది.

తృతీయ ప్రణాళిక చిత్తు ప్రతిలో ప్రభుత్వ రంగానికి చూపిన 7,250 కోట్ల రూపాయల పెట్టుబడిలోను 3,525 కోట్లు రాష్ట్రాల వాటాగా వుంది.

అదిలో రాష్ట్రాల వాటాను 3,487 కోట్లుగా సూచించారు. కాని ప్రణాళికల సంఘానికి, రాష్ట్రాల ప్రతినిధులకు మధ్య జరిగిన చర్చల ఫలితంగా రాష్ట్రాల కోటాను 322 కోట్లకు పెంచి 3,487 కోట్లుగా నిర్ధారపరచారు. ఇలా పెరిగిన 322 కోట్లలోను రాష్ట్రాల సొంతగా సేకరించవలసింది 216 కోట్లు కేంద్రం సహాయంగా యిచ్చేది 106 కోట్లు.

అయితే ఆ తర్వాత జరిగిన పరిశీలనల ఫలితంగా ప్రభుత్వరంగపు పెట్టుబడిని 7,250 కోట్ల రూపాయలకు పరిమితం చేయాలని భావించి, రాష్ట్రాల కోటాను ఆ మేరకు తగ్గించాలన్నారు. అందులోను రాష్ట్రాలు 150 కోట్లవరకు అదనపు మొత్తాన్ని సేకరించాలని, కేంద్రం అదనంగా చేయగల సహాయం 50 కోట్లు మాత్రమేనని సూచించారు.

ఈ విధంగా తమ ప్రణాళికను నూటికి మూడువంతులు చొప్పున కత్తిరించుకోవడానికి రాష్ట్రాల ప్రతినిధులు నిన్న నేడు జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో వ్యతిరేకించారు. పెద్ద పథకాలు అమలు జరపగలమని తాము అప్పుడే తమ శాసనసభలకు చెప్పి, అంగీకరింపజేయడం జరిగిందన్నారు.

కేంద్రం సూచించిన కోతకు అంగీకరిస్తే, రాష్ట్రాల భాగంలో 122 కోట్లు తగ్గవలసివుంటుంది. కాని ఇలా చేయడానికి రాష్ట్రాలు తటపటాయిస్తున్నందున, రాష్ట్ర పథకాలకు అంచనా వేస్తున్న ఖర్చు తక్కువగాను, లక్షిస్తున్న ఉత్పత్తికోటాలు సాధించడానికి అవసరమైన ఖర్చు హెచ్చుగాను చూపవచ్చునే రాజీమార్గాన్ని ఇప్పుడు సాధించారు. ఈ విధంగా రాష్ట్రాల వాటాకు చెందిన 122 కోట్ల రూపాయలను, స్వల్ప మొత్తాల పొదుపు, పన్నులు మరింత కట్టుదిట్టంగా వసూలు, అవసరమైతే అదనపు పన్నులు విధింపు ద్వారా రాష్ట్రాలు సమకూర్చుకొనవలసి వుంటుంది.

ఇలాగే కేంద్రప్రభుత్వ పథకాలలో కూడా లక్షిస్తున్న పెట్టుబడికి, ఉద్దేశిస్తున్న ఉత్పత్తి కోటాలకు మధ్య 378 కోట్ల రూపాయల వ్యత్యాసం వుంది. దీనిని భర్తీ చేయడానికి కేంద్రప్రభుత్వం కూడా వినోదవిలాసాలకు, నిత్యావసరాలకు చేస్తున్న ఖర్చులను తగ్గించడానికి, పొదుపరితనాన్ని, పెట్టుబడులు పెట్టడాన్ని ప్రోత్సహించడానికి తగిన చర్యలను తీసుకోవలసి వుంటుంది. ఇందుకే ఏడుగురు సభ్యులతో కూడిన ఉపసంఘాన్ని జాతీయాభివృద్ధి మండలివారు నియమించారు.

ఇలా తృతీయ పంచవర్ష ప్రణాళికకు తుదిరూపమివ్వడానికి జరిగిన జాతీయాభివృద్ధిమండలి తుదిసమావేశంలో రెండురోజుల చర్చల అనంతరం తృతీయ ప్రణాళికకు మొత్తం పెట్టుబడి 11,500 కోట్ల రూపాయలుగా నిర్ధారపరచారు. ఇందులో ప్రయివేటు రంగానికి కేటాయించిన 4,000 కోట్ల రూపాయలలోను ఎలాంటి మార్పులేదు. కాని ప్రణాళికలో సూచించే అన్ని ఉత్పత్తి కోటాలను సాధించడానికి మాత్రం 12,000 కోట్లు ఖర్చు అవసరంకాగలదు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి అదనంగా 100 కోట్లు సమకూర్చుకుంటేగాని ఈ ఉత్పత్తి కోటాల ఫలసిద్ధి ఆధారపడి వుంటుందంటున్నారు.

ఇందులో రాష్ట్రాలు అదనంగా సమకూర్చే 122 కోట్ల రూపాయలలోను మూడువంతులు వ్యవసాయోత్పత్తి పథకాలకు చెందుతుంది. దీనివల్ల వ్యవసాయం, సమాజకాసహకార పథకాలకు కేటాయించే మొత్తం 1025 కోట్లనుంచి 1072 కోట్ల రూపాయలకు పెరుగుతుంది. మిగిలిన మొత్తాన్ని విద్యుచ్ఛక్తి రవాణా, తదితర పథకాలకు రాష్ట్రాలు వినియోగించుకుంటాయి.

ఇదివరకు కేంద్రప్రభుత్వ ప్రణాళికలలో కూడా స్వల్పమైన పెరుగుదలలు వుండవచ్చు.

ఇందుకు సంబంధించిన వివరాలన్నీ చేర్చి తృతీయప్రణాళికను ఈ ఏడాది మార్చిలో పార్లమెంటుకు సమర్పించాలని తెలుస్తున్నది.

జాతీయాభివృద్ధి మండలివారు నేడు కేంద్రప్రభుత్వశాఖల కార్యక్రమాలను సమీక్షించారు.

ఉక్కు, ఇంధనాలశాఖా మంత్రి 1962 నాటికి దేశంలో ఉక్కుఉత్పత్తి 85 లక్షల టన్నులు కాగలదని అంచనా వేశారు. కొరతగా వున్నవి మినహా మిగిలిన అన్నిరకాల ఇనుము ఉక్కు వస్తువుల సప్లయి మీదవున్న ఆంక్షలు తొలగించవచ్చునే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

నూనెలు, గనులు శాఖా మంత్రి శ్రీ కె. డి. మాలవీయ, తృతీయ ప్రణాళిక కాలంలో 67 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను ఉత్పత్తి చేయవచ్చునన్నారట. పంజాబు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోను కావేరి లోయలోను నూనె గనులు లభించవచ్చునే ఆశాభావాన్ని వ్యక్తం చేశారట. ఇలాగే ఇతర శాఖల మంత్రులుకూడా తమ శాఖల కార్యకలాపాలను సమీక్షించారు.

విశాఖ, బిలాసపూర్ వస్తువుల కింద ఖర్చులు తగ్గించాలనే అంశంమీద చర్చజరిగి నప్పుడు పరిశ్రమలశాఖలో మంత్రి శ్రీ మనూభాయ్ షా చిన్నకార్ల తయారీ, రేయాన్ పరిశ్రమవంటి వానిని విలాస వస్తువుల జాబితాలో చేర్చరాదన్నారట.

పెక్కురాష్ట్రాల మంత్రులు, అందులోను దక్షిణాది మంత్రులు రైలుమార్గాల అభివృద్ధిని కోరారు.

పురుషుల అభాసుచేసిన పరిపాలన స్త్రీలు చక్కదిద్దాలి

కార్వార్, జనవరి 15: ప్రజా పరిపాలనను పురుషులు నానాబీభత్సం చేసివేశారు, స్త్రీలు దానిని బాగుచేయాలనీ దేశీయాంగ వ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా పేర్కొన్నారు.

క్రిందటి సంవత్సరం నాడు ఇక్కడిరోటరీ క్లబ్ ఏర్పాటు చేయబడిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ దేశంలో పరిపాలనా సామర్థ్యం దిగజారిపోయినందుకు ఆమె బహు నిశితంగా విమర్శించారు. పురుషులు నాలుగువేల సంవత్సరాలుగా ప్రజా పరిపాలనలు నిర్వహిస్తూ దానిని నానాగందరగోళంగా తయారుచేశారని శ్రీమతి ఆల్వా అన్నారు. స్త్రీలు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారంటూ, ప్రజా పరిపాలనమంత్రాలు పరచటంలో వారు తమ భూమికను నిర్వహిస్తారు" అన్నారు. స్త్రీలుపరిపాలనను చేపట్టినప్పుడు అది అభాసుకాదని ఆమె తెలిపారు.

హైకోర్టు న్యాయమూర్తుల నియామకం పద్ధతి

న్యాయశాఖ అధికారుల జాబితా తయారీకి రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 13: న్యాయశాఖ అధికారాల పట్టికను అఖిల భారతస్థాయిలో తయారుచేస్తే అందులోంచి హైకోర్టు జడ్జీలుగా అన్నలను ఎన్నుకునే పీఠంటుందన్న సూచనను రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

దేశీయాంగమంత్రి శ్రీ పంత్ తో నేటి సాయంత్రం లాంఛనంగా సమావేశం జరిపాక వీరంతా ఈ నిర్ణయానికి వచ్చారు. హైకోర్టుల ప్రధానన్యాయమూర్తులు దీనిని ఇదివరకే అంగీకరించారు. ఇక దీన్ని అమలు జరిపితే, రాష్ట్రాల పునర్విభజన సంఘం చేసిన సిఫార్సునుకొంతవరకూ ఆమోదించినట్లే. ఈ సంఘం ప్రతిహైకోర్టుకు న్యాయమూర్తుల మొత్తం సంఖ్యలో మూడవవంతు రాష్ట్రేతరులు అయివుండాలని సిఫార్సు చేసివున్నది. ప్రభుత్వము, పార్లమెంటుకూడా ఆమోదం తెలిపాయి.

1961 జనాభా లెక్కల సేకరణలో మాతృభాషను గురించిన ప్రశ్ననిఅలాగే వుంచాలనికూడా ముఖ్యమంత్రులు నిశ్చయించారు. ఇది తొలగించాలన్న వాదనను శ్రీ పంత్ అంగీకరించలేదు.

హైకోర్టు న్యాయమూర్తులు నియామకం కోసం అగ్రశ్రేణి న్యాయవాదుల పట్టికను అఖిల భారతస్థాయిలో తయారుచేయాలన్నీ సూచనను కూడా నేడు చర్చించారు గాని నిర్ణయం ఏమీ చేయలేదు.

భాషావిషయమై వ్యవహారాలు చక్కబరచి, చిక్కులు రాకుండా తగు శ్రద్ధను రాష్ట్రాలు కనబరచలేకపోతూండడం చాలా వింతగా వున్నదని శ్రీ పంత్ ముఖ్యమంత్రులతో అన్నారట. ప్రమాదకరమని తోచే ప్రాంతాల్లో చాలా జాగ్రత్తగా, ప్రశాంతంగా జనాభాలెక్కలు సేకరించి అల్లర్లకు, దొమ్మీలకు తావివ్వరాదని గట్టిగా చెప్పినట్లు తెలిసింది. సమాచారం స్పష్టంగానూ, సరిగానూ వ్యక్తుల వద్దనుంచి సేకరించాలని సూచించారు.

ద్రాక్షారామంలో రుద్రయాగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10: శ్రీరామానంద సరస్వతీ స్వామి (చెల్లంకొండ స్వాములవారు) లోక కల్యాణార్థము, ద్రాక్షారామక్షేత్ర ఉద్ధరణకు ప్రజలలో ఆధ్యాత్మిక బోధ ప్రబోధానికి ద్రాక్షారామములో త్వరలో 11 రోజులపాటు చండీ సహిత రుద్రయాగాన్ని చేస్తారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున పల్లంరాజు తెలియజేశారు. ఇటువంటి క్రతువుల వల్ల ప్రజలలో క్షీణిస్తున్న ఆధ్యాత్మిక ప్రబోధము యినుమడించగలదని, ఇందుకు గత వైశాఖములో శ్రీ శైలములో జయప్రదముగా జరిగిన మహారుద్రయాగమే తార్కాణమని, త్రిలింగాలలో ఒకటైన ద్రాక్షారామ భీమేశ్వర క్షేత్రములో స్వాములవారు ఈ యాగాన్ని తలపెట్టడము ముదావహమని శ్రీ పల్లంరాజు చెప్పారు.

స్వాములవారు యీ యాగ సందర్భములో గతవారములో రాజమహేంద్రవరము, ద్రాక్షారామము, కోటిపల్లి, కాకినాడ, అన్నవరము దర్శించారని వీరు ఈ సందర్భములో శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి, బొమ్మకంటి నరసింహశాస్త్రి, డా॥ ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ యస్. రాజు, శ్రీ ఎ. భాస్కరరావు, శ్రీ చిలపతిరావు, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యగణపతి, రామకృష్ణ గణపతి ప్రభృతులతో సమాలోచనలు చేశారు. శ్రీ పల్లంరాజుగారు ఈ నెల మూడవ వారంలో ద్రాక్షారామము వెళ్లినప్పుడు ఈ సందర్భములో సన్నాహాలు చేయడానికి ఒక సంఘము ఏర్పడుతుంది.

చిన్ననీటివనరు నిర్మాణాలు

పరిశీలనకు ప్రత్యేకబృందం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 13: ప్లానింగు కమీషనర్‌కు చెందిన ప్రణాళికాపథకాలసంఘం దేశంలోని చిన్ననీటివనరు నిర్మాణాల పరిశీలనకు 2 వ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది.

ఈబృందానికి శ్రీ మొసలికంటి తిరుమలరావు నాయకుడు, డాక్టర్ అర్జున్ సింగ్ శ్రీ బలేశ్వర్ నాథ్ భారతప్రభుత్వ నీటి వనరుల సలహాదారూ ఇందులో సభ్యులు. పంజాబులోని ఈ నిర్మాణాల పరిశీలన సందర్భంలో డాక్టర్ కె. రామశాస్త్రిని కూడా ఈ బృందంలో చేర్చుకొంటారు.

ప్రణాళికా పథకాలసంఘం 1957 లో నీటివనరులు, విద్యుచ్ఛక్తి నిర్మాణాల పరిశీలనకు ఒక బృందాన్ని ఏర్పాటుచేసింది. అప్పట్లో ఆ బృందం పనిలక్ష్యాల్లో చంబల్ నిర్మాణాలను పరిశీలించి అక్కడిపని పొదుపుగా, సమర్థంగా సాగటానికి అనువైనసూచనలు చేయటమే కాని దరిమిలాను మిగతా పెద్ద నీటివనరు, విద్యుచ్ఛక్తి నిర్మాణాల పరిశీలన తోబాటు ఆంధ్ర మద్రాసు, మైసూరు, కేరళ, బెంగాల్, గుజరాత్, మహారాష్ట్ర రిపబ్లిక్‌లలోని చిన్న నీటి వనరు నిర్మాణాల పరిశీలను కూడా ఆ బృందానికి అప్పగించారు.

ఇకమీదట చిన్న నీటివనరుల నిర్మాణాలు పరిశీలనా బాధ్యత ఇప్పుడు కొత్తగా ఏర్పాటుచేసిన బృందంమీద వుంటుంది. పెద్దనీటివనరు, విద్యుచ్ఛక్తి నిర్మాణాల పరిశీలనా బాధ్యత ఆపాత బృందంమీద వుంటుంది.

జాతి విచక్షణపై హామర్షెల్డ్ చర్చలు

భద్రతామండలికి నివేదన

ఐక్యరాజ్య సమితి, జనవరి 13: దక్షిణాఫ్రికాలో జాతివివక్షను గురించి గతవారంలో శ్రీ హామర్‌షెల్డ్ జరిపిన చర్చలు నిర్మాణాత్మకంగాను, సహకారంగాను, నిర్మొహమాటంగాను, వున్నవని గతరాత్రి వెలువడిన ఒక ప్రకటన తెలిపింది.

ప్రిటోరియాలోను, ఇక్కడా, కూడా ఒకేసారి వెలువడిన ఈ ప్రకటనలో, శ్రీ హామర్‌షెల్డ్, శ్రీ వెర్వోర్డ్ పరస్పరం అభిప్రాయాలను తెలుపుకొని గలిగినందుకు అభినందించారని పేర్కొన్నారు.

శ్రీ హామర్‌షెల్డ్ తమ చర్చల సరళిని భద్రతామండలికి నివేదిస్తారు.

గవర్నర్ పొదుపు ఉద్యమ సాఫల్యం

హైదరాబాదు, జనవరి 13: క్రిందటి స్వాతంత్ర్య దినోత్సవంనుంచి గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ప్రారంభించిన పొదుపు ఉద్యమం చక్కటి విజయాన్ని సాధించింది.

ప్రత్యేక రైలులో ప్రయాణించడం నుంచి, రాజభవనంలో అనేక వ్యక్తిగతఖర్చులను తగ్గించుకున్నారు. విందులలోను, విద్యుచ్ఛక్తిలోను నీటి వాడకంలో చాలాతగ్గింపు కనిపిస్తోంది. విద్యుచ్ఛక్తి 1200 యూనిట్లకు తగ్గించబడింది. విందులు, వినోదాలు సాధ్యమైనంతవరకు తగ్గించారు. 1959 కన్న ఈ సంవత్సరం సిగరెట్లమీద, విందు భోజనాల మీద ఖర్చు 50 శాతం తగ్గింది.

గవర్నర్ ప్రారంభించిన యీ ఉద్యమం రాజభవనంతోటే ఆఖరవలేదు. ఆయన పాల్గొనే అనేక సమావేశాల్లో పొదుపు ఉద్యమ ప్రాధాన్యం గూర్చి చెప్పిన ఫలితంగా, ఆనేకమంది ఖర్చును సాధ్యమైనంత తగ్గిస్తామని ఆయనకు హామీ యిచ్చారు. రాజభవనంలో ప్రతివారం జరిగే ప్రార్థనా సమావేశాలలో పొదుపు అవసరాన్ని గురించి చెపుతున్నారని రాజభవనం ఉన్నతోద్యోగి తెలుపుతున్నారు.

న్యూఢిల్లీ, జనవరి 13: అమెరికా అభివృద్ధి ఋణనిధివారు బొంబాయిలో ట్రక్కులు, ప్రయాణీకులకొరకు తయారుచేసే ప్రీమియర్స్ ఆటో మొబైల్స్ లిమిటెడ్ అనే ప్రైవేటుసంస్థకు 8.4 కోట్లరూపాయలు ఋణంగా యిచ్చారు.

భారత్‌పై దుష్ప్రచారం వద్దని నేపాలీ పత్రికలకు హెచ్చరిక

ఖట్మాండూ, జనవరి 13: నేపాలీ, భారతీయ పత్రికలలో ఇటీవల వస్తున్న వార్తలు, ఉభయదేశాల స్నేహానికి భంగకరంగా పరిణమించవచ్చునని నేపాల్ దేశీయాంగశాఖ నిన్న సాయంత్రం జారీచేసిన పత్రికాప్రకటనలో పేర్కొన్నది.

నేపాలీపత్రికలు భారతి వ్యతిరేక ప్రచారాన్ని కనిపెట్టాలనిగూడా దేశీయాంగశాఖ హెచ్చరించింది.

మహారాజు మహేంద్ర అధికారాన్ని స్వీకరించినందుకుగాను భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, తదితర భారతీయ నాయకులు, వ్యక్తంచేసిన విమర్శలను, కొన్ని భారతీయపత్రికలు వ్రాసిన వ్రాతలను పురస్కరించుకొని కొన్ని నేపాలీపత్రికలు గతి పక్షంగోజులుగా, శ్రీ నెహ్రూను వ్యక్తిగతంగా విమర్శిస్తున్న సంగతి విదితమే.

భారత ప్రజాసోషలిస్టుపార్టీ సంకల్పించిన 'నేపాల్ దినం'కి మూడు రోజులు ముందుగా ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

భారత నేపాల్ దేశాలమధ్య గల స్నేహసంబంధాలు అత్యంత ప్రాచీనమైనవిమాత్రమే కాకుండా, ఉభయులు అట్లా స్నేహంగా ఉండటం తప్పనిసరి అనీ కొట్టి ఉభయపక్షాలవారు ప్రజల్లో అనుమానం కలిగించేవిధంగా వ్యవహరించరాదనీ నేపాల్ దేశీయాంగశాఖ తమ ప్రకటనలో విజ్ఞప్తిచేసింది.

ఈ ఉభయ దేశాల పత్రికలలోను వస్తున్న విమర్శలు భారత నేపాల్‌ల మధ్య గల స్నేహబంధాలకు అనుగుణంగాలేదంటూ అవి ప్రజల్లో అపోహలకు, విద్వేషానికి దారితీయకుండా ఈరకమైన వ్యతిరేక ప్రచారాన్ని వెంటనే కట్టిపెట్టటం అవసరమని ఈ ప్రకటన సూచించింది.

యమ్. పి. కొయిరాలా విడుదల

నేపాల్ రాజుచే ఇటవల బర్తరఫ్ చేయబడిన విశ్వేశ్వర్ ప్రసాద్ కొయిరాలా సోదరుడు మాజీప్రధానమంత్రి అయిన మాతృకాప్రసాద్ కొయిరాలా నిన్నసాయంత్రం విడుదల అయినారు. శ్రీ యం. పి. కొయిరాలాను వాషింగ్టన్‌లో నేపాలీ రాయబారిగా నియమిస్తారని అనుకుంటున్నారు.

పెకింగ్‌కు నేపాలీ ప్రతినిధి నర్గం

కలకత్తా, జనవరి 13: నేపాల్ పరిస్థితిపై చర్చల్లో పాలుగొనేనిమిత్తం నేపాల్ జనరల్ పి. బి. భట్టీ నాయకత్వంలో తొమ్మిదిమంది సభ్యులుగల నేపాలీ అధికారబృందం ఒకటి నిన్

ఎన్నికల పొత్తుకు గణతంత్ర వైముఖ్యం

ఉపసంఘ సిఫార్సులకు పార్టీ కార్యవర్గ ఆమోదం

భువనేశ్వర్, జనవరి 11: గణతంత్ర పరిషత్ కార్యవర్గం యిక్కడ రెండు రోజులు జరిగిన సమావేశంలో ఉప సంఘం చేసిన ఫాసిగ్సులను గుర్తిస్తూ, "తమపార్టీ ఏ రాజకీయ పక్షంలోను ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకోకుండా వచ్చే జనరల్ ఎన్నికలలో పాలొన దలచినదని" నిర్ణయించింది.

అక్టోబరు 20 న జరిగిన క్రితం సమావేశంలో, పార్టీ కార్యవర్గం రాష్ట్రంలోని యితర రాజకీయ పక్షాలతో ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకునేందుకు గల అవకాశాలు పరిశీలించడానికి, ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఈవేళ విడుదలజేసిన పత్రికా ప్రకటనలో కార్యవర్గం ఉప సంఘపు సిఫార్సులనుగురించి మౌనం వహించింది. కేవలం గుర్తించామని మంత్రం వల్లించారు.

పరిషత్ నాయకులు మాత్రం పార్టీ కార్యవర్గం సిఫార్సులను ఆమోదించిన దని చెప్పారు.

నాట్యకళాభివృద్ధికి నాటకశాలలు

మద్దిపాడు సభలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అభ్యర్థన

ఒంగోలు, జనవరి 12: "ప్రతి పట్టణంలోను ఒక నాటకశాల, ప్రతి గ్రామంలోను ఒక వీధినాటకశాల నిర్మించబడిననాడు నాటక కళ త్వరితగతిని అభివృద్ధి చెందగలదు. పూర్వము ఈ కళ రాజుల పోషణలో వుండేది. ఇప్పుడు ప్రజలే ప్రభుత్వం కనక ప్రజలే ఈ కళను పోషించాలి" అని ప్రసిద్ధ చలన చిత్రనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు మద్దిపాడులో నటరాజ కళా కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఒంగోలు తాలూకా కళాసమితి తృతీయ కళాభ్యుదయోత్సవాల సందర్భంలో జరిగిన ఈ సభకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణ రాజు అధ్యక్షత వహించారు. శ్రీ వడాల సుబ్బారావు సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ పోతుల వెంకటేశ్వర్లు నివేదిక సమర్పించారు. మద్దిపాడు పంచాయతి సమితి తరఫున అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య, మద్దిపాడు పంచాయతీ తరఫున శ్రీ మండవ కోటయ్య, రైతుకూలి ప్రజా నాట్య మండలి తరఫున శ్రీ రావి హరిచౌదరి సన్మాన పత్రాలు సమర్పించారు. ఒంగోలు బాలానందం తరఫున శ్రీ యస్. జి. సుందరం మాట్లాడుతారు. పదేళ్ల బాలుడు తల్లావజ్ఝల సుందరం సన్మాన పత్రం చదివారు. కుమారి జయశ్రీ నాట్య ప్రదర్శనం చేసింది. కళాసమితివారు శ్రీ నాగేశ్వరరావును సన్మానించి శ్రీ మండవ వెంకట సుబ్బయ్య బహూకరించిన వెండి నటరాజ విగ్రహంగల షీల్డుతో, వస్త్రాలను యిచ్చి గౌరవించారు.

శ్రీ నాగేశ్వరరావు ఈ సభలో ప్రసంగిస్తూ, కళలమీద ఎవ్వరికీ ద్వేషం వుండరాదని, నాటక ప్రదర్శనాల ద్వారా ఈ కళను అభివృద్ధి చేసుకోవాలని, నటులు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించి ప్రజల మన్ననపొందిననాడే నాటక కళ రాణిస్తుందన్నారు.

శ్రీ సుంకర కనకరావు (ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అర్థికశాఖ సభ్యులు) విజయవాడలో నాగేశ్వర కళా మందిర నిర్మాణానికి శ్రీ అక్కినేని కృషిని ప్రశంసిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని నాటక సమాజాలు వారికి ఎంతగానో ఋణపడివున్నారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ రామకృష్ణరాజు శ్రీ నాగేశ్వరరావును ప్రశంసించి పుష్పమాల వేశారు. కళాభివృద్ధికి ప్రజలు, ప్రభుత్వం సర్వ విధాల తోడ్పడాలన్నారు. (స్వ. వి.)

ఇటీవల శ్రీశైలంలో జరిగిన వీరశైవమహాసభలో వాగీశపండితారాధ్య శివాచార్యులవారు ప్రసంగించారు.

హైదరాబాద్‌లో టాగూర్ 'మందిరం'

యువరాజు ముక్రంజా శంకుస్థాపన

హైదరాబాదు, జనవరి 14: శ్రీ రవీంద్రనాథ్ టాగూర్ శత వార్షికోత్సవాల సందర్భంలో, గురుకులపు వ్యయంతో నిర్మించదలచిన ఒక ఆడిటోరియమ్ కట్టడానికి, నేడిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయఆవరణలో, ప్రధానాచార్యులరు, యువరాజు ముక్రంజా శంకుస్థాపన చేశారు. రెవిన్యూ, పౌరధన వ్యయశాఖల కేంద్రమంత్రి శ్రీ గోపాలరెడ్డి యీవుత్సవ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నైజామ్ విద్యానిధినుంచి, యువరాజు జా, ఈ నిర్మాణానికి కావలిసిన గురుకులపు సహాయం చేశారు. ఆడిటోరియమ్ ప్రధానహాలులో 2000 మందికి చోటు వుంటుంది. కళాప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి ప్రత్యేకంగా రెండుహాల్సు కడతారు.

శ్రీ బి. గోపాలరెడ్డి ప్రసంగిస్తూ, టాగూర్ కవి శతవార్షికోత్సవాలు జరుపుటానికి ప్రపంచమంతా సన్నాహాలు జరుపుకుంటున్నదని చెప్పారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ఇందుకుగాను రు 50 లక్షలు అనుమతించారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం టాగూర్ కవి ప్రసిద్ధ రచనలన్నీ ప్రచురించి, తక్కువధరకు అమ్ముతుంది. రోమ్‌లో టాగూర్ పెయింటింగ్‌లు, పుస్తకరూపంలో ప్రచురిస్తున్నారు. విశ్వవిద్యాలయ గ్రంథాలయాలకు ఈ ఆల్బమ్‌లను చవుకలో అందివ్వటానికి విశ్వవిద్యాలయ విరాళాల సమితి అంగీకరించిందని శ్రీ గోపాలరెడ్డి పేర్కొన్నారు.

టాగూరు రచనలు చదివి ఆనందించటానికి, పశ్చిమజేశాల ప్రజలు బెంగాలీ నేర్చుకుంటూ వుండగా భారతీయులు, వారి ఇంగ్లీషు అనువాదాలపై ఆధారపడివుండటం విచారకరం. ప్రతివిద్యార్థి కనీసం రెండు ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలని శ్రీ గోపాలరెడ్డి విన్నవించారు. ఇరుగుపొరుగువారలను అర్థం చేసుకోవటంద్వారానే దేశసమైక్యత ఆధారపడి వుంటుందని వారు హెచ్చరించారు.

యు. పి. కాంగ్రెస్‌లో సామరస్యావకాశం

ఢిల్లీ చర్చల పర్యవసానం: సంపూర్ణానంద్ తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 12—ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌వాదులలోని వివిధ వర్గాలమధ్య సమన్వయ సాన్నిహిత్యాలు సాధించటానికి ప్రధాని నెహ్రూ ప్రారంభించిన ఉన్నతస్థాయి సమాలోచనలు నేడు కూడా కొనసాగాయి. సంప్రతింపులు నిన్న ప్రారంభమయ్యాయి.

నేటి ఉదయం యిక్కడికి వచ్చిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా దోషియాంగ మంత్రి శ్రీ పంతు గృహంలో బస చేశారు. శ్రీ పంతుతోనూ, శ్రీ నెహ్రూతోనూ శ్రీ గుప్తా సంప్రతింపులు జరిపారు.

లక్నోకు బయలుదేరకముందు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ శ్రీ గోవింద వల్లభ పంతుతో మరో పర్యాయం సమాలోచనలు చేశారు.

ప్రస్తుత సమాలోచనవల్ల ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వర్గాలలో తిరిగి సమన్వయం త్వరలోనే సాధ్యం కాగలదని అభిజ్ఞవర్గాల వారు అనుకుంటున్నారు.

శ్రీ గుప్తా తాము శ్రీ నెహ్రూతోనూ, శ్రీ పంతుతోనూ జరిపిన సమాలోచనలను గురించి మాట్లాడటానికి నిరాకరించారు. అయినా శ్రీ గుప్తా నాయకత్వాన మంత్రి పదవులు స్వీకరించరాదనే మాజీ మంత్రుల ధోరణి మారగలదనే ఆశాభావం శ్రీ గుప్తాలో గోచరించింది. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ గుప్తా మాజీమంత్రుల ధోరణిలో మార్పు రావాలి అని అన్నారు.

తన మంత్రివర్గంలోని మిగిలిన మంత్రుల పేర్లను శ్రీ గుప్తా ఈ నెలలో ప్రకటించగలరని తెలుస్తున్నది.

శ్రీ గుప్తా ముఖ్యమంత్రి అయినందున ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుని విషయమై ఆలోచనలు జరుగుతున్నాయి. ఈ పదవికి ఒక తటస్థుణ్ణి ఎన్నుకోవాలని శ్రీ సంపూర్ణానంద్ చేసిన సూచన శ్రీ గుప్తా వర్గానికి ఆమోదయోగ్యం అవునో కాదో తెలియటంలేదు.

రేపు జరుగనున్న జాతీయ అభివృద్ధిమండలి సమావేశంలో శ్రీ గుప్తా పాల్గొంటారు. ఆయన ప్రణాళికా మంత్రి శ్రీ నందా, తదితర కాంగ్రెస్ అధిష్ఠానవర్గ నాయకులనూ కలుసుకుంటారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌కు కేటాయించబడిన 497 కోట్ల ప్రణాళికా అంచనాను 517 కోట్లకు పెంచమని శ్రీ గుప్తా అభ్యర్థించ గలరట.

ఉత్తరప్రదేశ్ వ్యవహారాల సందర్భంగా తాము ప్రధాని నెహ్రూతో జరిపిన సంప్రతింపులను గూర్చి పత్రికలకు చెప్పేందుకు ఏమీలేదని శ్రీ సంపూర్ణానంద్ లక్నో విలేఖరులతో అన్నారు. శ్రీ గుప్తా మంత్రివర్గ విస్తరణకు తాము ఏ పేరూ సూచించలేదనీ ఎవరి ప్రస్తావనా రాలేదనీ ఆయన అన్నారు.

భారత్‌లో స్టాండినేవియా విలేఖరుల పర్యటన

స్టాక్‌హోమ్, జనవరి 10: ఒక స్వీడిష్—ఫిన్నిష్ పత్రికా విలేఖరుల రాయబారవర్గం, ఇతర స్కాండినేవియన్ విలేఖరులతో కలసి మూడు వారాలపాటు భారతదేశంలో పర్యటించడానికి ఇక్కడనుంచి విమానంలో బయలుదేరారు.

స్కాండినేవియన్ దేశాల నుంచి ఇద్దరు చొప్పున 8 మంది వున్న యీ సంఘాన్ని భారతి ప్రభుత్వం జనవరి 12 నుంచి ఫిబ్రవరి 1 వరకు పర్యటించేందుకు ఆహ్వానించింది. ఆర్థిక పరిశ్రమాభివృద్ధి కేంద్రాలు, చారిత్రక చారిత్రక సాంస్కృతిక ప్రదేశాలు వీరు చూచేవాళ్లో వుంటాయి.

ఈ రాయబారవర్గం పర్యటనలో బొంబాయి, పూనా, బెంగుళూరు, మైసూరు, మద్రాసు, కలకత్తా, తాజా నగర్, సిద్ధి, చిత్తరంజన్, దుర్గా, ఛండీగర్, భాక్రా-నంగల్ డామ్, ఢిల్లీ మొదలయిన ప్రదేశాలు చూస్తారు.

'యువకుల్ని దేశభక్తులుగా తీర్చిదిద్దే విద్య అవసరం'

విద్యాలయాల కర్తవ్యం: శ్రీప్రకాశ్ ఉద్బోధ

కటక్, జనవరి 14: మహారాష్ట్ర గవర్నర్, శ్రీ ప్రకాశ నేడిక్కడ, పుత్కిళ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తూ, విద్యావిధానంలో రావలిసిన మార్పును గూర్చి పునరుద్ఘాటించారు. విద్యావంతులు, నిరాధారులకు, నిరాశ్రయులకు, విద్యాబోధన ద్వారా విజ్ఞాన వికాసాలను అందజేసి, దేశాభ్యుదయానికి పాటుపడే విధంగా విద్యాలయాలు వారిని తయారు చేయాలని శ్రీ శ్రీప్రకాశ విన్నవించారు.

వివిధ సరకుల ఉత్పత్తికి విద్యావిహీనులైన గ్రామస్థులు కృషిచేస్తున్నంతగా విద్యావంతులు శ్రద్ధ తీసుకొనకపోవటం శోచనీయమన్నారు. ప్రతి ఒక్కరిని విద్యావంతులుగాచేసి, అన్నిరకాలవృత్తులనూ అవసరమైనవిగా, గౌరవనీయమైనవిగా స్వీకరించి అమిత శ్రద్ధలో కృషి చేయటం విద్యాధికుల కర్తవ్యం. ఈ విధంగా సాధారణ మానవుడికీవన ప్రమాణాన్ని పెంచి, దేశాన్నత్యానికి పాటుపడాలి.

యువకులకు, విద్యాలయాలు, ఆత్మత్యాగం, సేవాతత్పరత మనసుకు నాటేటట్లు బోధించాలి. ఎంత ముఖ్యమైన పనులలో మునిగి తేలుతున్నప్పటికీ, అవసరమైనప్పుడు దేశసేవ ఆత్మబలిదానం చేయటానికి ముందంజ వేయాలని శ్రీ శ్రీప్రకాశ పేర్కొన్నారు.

భారతదేశం భావిపరిస్థితి తలంచుకుంటే, భయాందోళనలు పెనవేసుకుంటున్నాయి. మతం, భాష, కులం, జాతి మొదలైన సంకుచిత భావాల పేరిట దేశాన్ని చీలికలు చేయటానికి దుష్టశక్తులు తలెత్తుతున్నాయి. ఈతరుణంలో యువకుల సహకారం అత్యవసరమని వారు చెప్పారు. ఈ దుష్టశక్తుల బారినుంచి భారతదేశాన్ని రక్షించుకోవలసిందిగా వారు విద్యార్థి యువకులకు విన్నవించారు.

సరసాపురం ఆఫీసర్ల 'కబ్బు రజతోత్సవం

సరసాపురం, జనవరి 8: స్థానిక ఆఫీసర్సు క్లబ్బు రజతోత్సవం సందర్భంలో శ్రీ భమిడిపాటి రాధాకృష్ణకు సన్మానం చేశారు. ముఖ్యమంత్రిచే శ్రీ రాధాకృష్ణకు కాశ్మీర్ శాలువ బహూకరింపబడింది.

శ్రీ యుతులు నెక్కంటి మాధవరావు, యామని శీతయ్య, ఎన్. సి. ఎస్. రంగాచారి, ఐ. పాండురంగరావు, కృష్ణ మాచారి, జి. వి. కె. రామారావు, శ్రీయుతులు వై. శాంతాదేవి, లక్ష్మి గారలు శ్రీ రాధాకృష్ణ రచించిన "మనస్తత్వాలు" నాటిక ప్రదర్శించారు.

స్థానిక కళాశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం 31 వ తేదీన జయప్రదంగా జరిగింది. ఉదయం జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వంగూరి సుబ్బారావు కళాశాల అభివృద్ధికి పాటుపడవలసిందిగా పూర్వ విద్యార్థులను కోరారు.

వినోద కార్యక్రమాలు, నాటికలు, విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు శ్రీ వంగూరి సుబ్బారావు ప్రశంసా పత్రాలు బహూకరించారు. కార్యదర్శి శ్రీ డి. ఆ. టి. రాజు వందన సమర్పణ చేశారు.

తూర్పుకుడి రేవులో 10 పడవలు ముంపు

తూర్పుకుడి, జనవరి 13: సంక్రాంతి వారం నాటిరాత్రి వీచిన పెనుతుఫానులో తూర్పుకుడిలోని పదిపడవలు మునిగిపోయాయి. ఇందువల్ల రేవులోని సీమర్లకు తీరానికిమధ్య రవాణాను నిలిపివేశారు. మునిగిపోయిన పడవలను పైకి తీయటానికి మూడు సాల్వేజిటగ్గులను పంపమని మద్రాస్ రేవుకు వర్తమానం పంపబడింది. ఈ టగ్గులు రెండు మూడు రోజులలోగా రాకపోతే ప్రయోజనం ఉండదని తెలుస్తున్నది.

ఈ తుఫానులో తొమ్మిది పడవలు మునిగిపోగా ఒక పడవ మెరకపట్టింది. మునిగిపోయిన పడవల వెల 12 లక్షలూ ఆ పడవలలోని సరుకు విలువ రెండు లక్షలూ ఉంటుందని తెలుస్తున్నది.

ఈ తుఫాను సందర్భంగానే మధురకు సమీపాన ఉన్న కన్నార్కులం గ్రామంలోని ఒక ఎండిపోయిన చెరువు కట్టపైనున్న 200 గొర్రెలు మరణించాయి. తుఫాను ప్రారంభం కాగానే ఈ గొర్రెలు ఎండిపోయిన చెరువును ఆశ్రయించాయి. కాని అంతలో ఆ చెరువులోనికి వస్తున్న ఒక చిన్న కాలువ విపరీతంగా పొంగి చెరువును నీటితో ముంచివేసింది. అందులో గొర్రెలన్నీ మరణించాయి.

ఈతుఫానువల్ల తిరునల్వేలి జిల్లాలోని ఉత్తర్‌గుడి ప్రాంతంలోని తమలపాకుతోటలకు విపరీతమైన నష్టం సంభవించింది. తిరునందూర్ అత్తూర్ ప్రాంతాలలోని తమలపాకుల తోటలు కూడా పాడయిపోయాయి.

కొయిల్ పట్టిలో 80 గృహాలు కూలిపోయాయి. కొన్ని వీధులు గుర్తుకాణాలూ రైల్వేస్టేషనూ జలమయమయ్యాయి.

'యువకుల్ని దేశభక్తులుగా తీర్చిదిద్దే విద్య అవసరం'

విద్యాలయాల కర్తవ్యం: శ్రీప్రకాశ్ ఉద్బోధ

కటక్, జనవరి 14: మహారాష్ట్ర గవర్నర్, శ్రీ ప్రకాశ నేడిక్కడ, పుత్కిళ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తూ, విద్యావిధానంలో రావలిసిన మార్పును గూర్చి పునరుద్ఘాటించారు. విద్యావంతులు, నిరాధారులకు, నిరాశ్రయులకు, విద్యాబోధన ద్వారా విజ్ఞాన వికాసాలను అందజేసి, దేశాభ్యుదయానికి పాటుపడే విధంగా విద్యాలయాలు వారిని తయారు చేయాలని శ్రీ శ్రీప్రకాశ విన్నవించారు.

వివిధ సరకుల ఉత్పత్తికి విద్యావిహీనులైన గ్రామస్థులు కృషిచేస్తున్నంతగా విద్యావంతులు శ్రద్ధ తీసుకొనకపోవటం శోచనీయమన్నారు. ప్రతి ఒక్కరిని విద్యావంతులుగాచేసి, అన్నిరకాలవృత్తులనూ అవసరమైనవిగా, గౌరవనీయమైనవిగా స్వీకరించి అమిత శ్రద్ధలో కృషి చేయటం విద్యాధికుల కర్తవ్యం. ఈ విధంగా సాధారణ మానవుడిజీవనప్రమాణాన్ని పెంచి, దేశాన్నత్యానికి పాటుపడాలి.

యువకులకు, విద్యాలయాలు, ఆత్మ

'హిందూస్థాన్ లీవర్' ప్రదర్శన

మద్రాసు, జనవరి 10: దేశం అంతటా బహుళ ప్రచారంలో ఉన్న హిందూస్థాన్ లీవర్ సరకుల ప్రదర్శన నేడు మద్రాసులో జరిగింది.

నాలుగు స్టాల్సులో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రపంచమంతటా పేరు మోసిన పాత సరకులతోపాటు, నూతనంగా తయారు చేయబడిన సరకులను కూడా ఇందులో ప్రదర్శించారు. 'హిందూస్థాన్ లీవర్' క్రొత్తగా ఉత్పత్తి చేసిన హిమా బళాసీలు, బట్టలు ఉతుక్కోవడానికి తయారుచేసిన సర్ఫ్, అట్టాడ కరమైన నాలుగు రంగులలోనూ, తెలుపులోనూ, లక్స్ టాయిలెట్ సబ్బు, స్వచ్ఛమైన వంట పదార్థం డాల్డా, ఈ నాలుగు స్టాల్సులో ప్రదర్శింపబడ్డాయి. ఈ సంస్థ లుటీవల తయారుచేసిన మహారాణి సాండల్ సబ్బు కూడా ప్రదర్శనలో పెట్టారు.

ఈ వివిధ సరుకులు కుటుంబానికి ఏవిధంగా ఉపయోగిస్తవో తెల్పే చిత్ర కథలు, ఛాయా చిత్రాలు, తోలుబొమ్మలాట ప్రదర్శనలో చూపబడ్డాయి.

ప్రదర్శన చుట్టి వచ్చాక, ఒక హోప్ ఎయిర్ థియేటర్‌లో వినోద విజ్ఞానాలను అందించే ఫిలిమ్‌ను ప్రజలకు చూపించారు.

నెల్లూరు డ్రెయినేజి పథకం అమలుకు అవరోధం

తృతీయ ప్రణాళికలో చేర్చనందుకు జిల్లా కాంగ్రెసు సంఘం విమర్శ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, జనవరి 13: నెల్లూరు డ్రెయినేజి స్కీమును తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చనందుకు ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తంచేస్తూ, దానిని వెంటనే ప్రణాళికలో చేర్చాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ నెల్లూరు జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

ఈ స్కీము ఇదివరకే మంజూరు అయింది. రెండవ ప్రణాళిక కాలంలో ఆరులక్షల రూపాయలవరకు పురపాలక సంఘం ఖర్చుచేసింది కూడా.

పదవ తేదీన జరిగిన ఈ సభకు శ్రీ ఆనెం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు. 70 మంది సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కూళ్లూరుపేటలో కాంగ్రెసు సేవకులుగా వున్న శ్రీ అర్వభూమి రామచంద్రారెడ్డి అకాల మరణానికి చింతిస్తూ సభవారు తీర్మానంచేశారు.

నెల్లూరు హౌడ్ క్వార్టర్స్ ఆసుపత్రి చాలాకాలం కిందట నిర్మించారు. దీని అభివృద్ధి ఏమీలేదు. దానిని నెల్లూరుకు మూడుమైళ్లలో వున్న దుర్గామిట్టకు మార్చదలచినట్లు తెలుస్తున్నది. పేదలు, మధ్యతరగతి వారు చికిత్స కోసంఅంతదూరంవెళ్లడానికి చిక్కులు కలవు కనక దానిని పురం మధ్యలో నిర్మించాలని ఈ సభవారు తీర్మానించారు.

నెల్లూరు జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల, స్వయపాయ కళాశాల స్థాపించాలనికూడా కోరారు. గూడూరులో మైకా బ్రిక్స్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కోరారు.

సోమశిల ప్రాజెక్టును, కావలి కనుపూరు కాల్వను తృతీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని మరొక తీర్మానంద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. గండిపాళెం ప్రాజెక్టును అర్థించారు.

1962 ఎన్నికలకు ద్విసభ్యనియోజక వర్గాలను ఏక సభ్య నియోజక వర్గాలుగా విభజించడంలో ప్రభుత్వానికి తగిన సూచనలు చేయడానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనెం సంజీవరెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పెంచు రామానాయుడు, శ్రీ బొమ్మ శేషారెడ్డి సభ్యులుగా ఒక ఉప సంఘాన్ని నియమించారు.

కాంగ్రెసు స్థానిక నాయకులతో నిండిన సంఘాలతో కాంగ్రెసు సభ్యులు ఎలాటి సంబంధాలు పెట్టుకొనరాదని ఆదేశించారు. నెల్లూరుజిల్లా వెనకబడిన వర్గాల సభను ఫిబ్రవరిలో జరపాలనుకున్నారు.

ప్రపంచ ఆరోగ్యశాఖ మలేరియా నివారణ ఆర్గనైజర్ శ్రీ వేదుల వెంకటరావు ఇక్కడకు రాగా శ్రీ ఠ వెంకుల నరసింహం వారికి విందు జేశారు. ఆ తర్వాత శ్రీ చెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ వేదుల వెంకటరావు ప్రసంగం పిమ్మట వందన సమర్పణలతో సభ ముగిసింది.

భారత వైకౌంట్ విమాన సర్వీసు ఆగిపోదు

ప్రజా సంబంధోద్యోగి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10: సెంట్రల్ ఆఫ్రికన్ ఎయిర్ వేస్, మిడ్ ఎయిర్ (సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఎయిర్ లైన్సు) లకు సంబంధించిన వైకౌంట్ విమానాలను ఎగురనివ్వరాదని చేసిన నిర్ణయం వల్ల భారత వైకౌంటు విమానాల సర్వీసులకు భంగంరాదని ఇండియన్ ఎయిర్ లైన్సు ప్రజాసంబంధ ఉద్యోగి నేడొక ప్రకటన చేశారు. ఆఫ్రికన్ ఎయిర్ వేస్ వైకౌంట్ విమానాలలో డి టి డి 868 లోహంతో తయారుచేయబడిన భాగాలలో పగుళ్ళుఉన్నాయని కనుగొనబడింది. భారత వైకౌంట్ విమానాల భాగాలు బి ఎస్ ఎస్ 868 లోహంతో అధునాతనంగా తయారుచేయబడ్డాయి.

అయినప్పటికీ ముందుజాగ్రత్తకొరకు ఇండియన్ ఎయిర్ లైన్సులోని 10 వైకౌంట్ విమానాలనూ ప్రత్యేక సాధనాలతో పరీక్షిస్తారు.

ఈ పరీక్షకొరకు ఆల్‌టానిక్ పరికరాన్ని అరువు ఇవ్వవలసిందిగా విక్కర్స్ కంపెనీని ఇదివరకే కోరడమైంది. ఈపరికరం వెంటనే లభ్యంకాకపోతే ఇండియన్ ఎయిర్ లైన్సువారు తమ స్వంతి ఎక్స్. రే. పరికరం సహాయంతో వైకౌంట్ విమాన భాగాలను పరీక్షించవలగు. అనికూడా ఇండియన్ ఎయిర్ లైన్సు ప్రజాసంబంధ శాఖోద్యోగి ప్రకటించారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ సరియైన పర్యమనురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒకే పుష్పము పేరునూ, మీరు వ్రాయు తేదీ, పెళ్లి వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ పంపనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన నేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము. పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని పేపములు, లాటరీ, అకస్మాత్తుద్రవ్యలాభము మొదలగువానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న. పైలకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహము లేనైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భాగ్యఫలా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP-3) JULLUNDUR CITY.





కాకినాడ నాటకపోటీలలో పాలకొల్లుకు ప్రథమ బహుమతి

బందరు జాతీయ కళాశాల విద్యార్థిబృందానికి ద్వితీయస్థానం

(స్వీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 12: శ్రీకాకుళం, విశాఖపట్నం, గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల ఉన్నత పాఠశాల కళాశాల విద్యార్థి నాటక సంఘాలమధ్య నాటక పోటీలు ఈనెల 7, 8 తేదీలలో ప్రాంతీయ సంగీత నాటక సంఘం ఆధ్వర్యాన సూర్యకళామందిరంలో జరిగాయి. పాలకొల్లు మునిసిపల్ హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థి దళానికి ప్రథమ బహుమతి, బందరు జాతీయ కళాశాల దళానికి ద్వితీయ బహుమతి, ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాల జట్టుకు ప్రత్యేక బహుమానం లభించాయి. బందరు జాతీయ కళాశాల విద్యార్థి శ్రీ టి. జనార్దనరావును ఉత్తమ నటుడుగాను, పాలకొల్లు దళపు విద్యార్థి వి. రామబ్రహ్మం ఉత్తమ గాయకుడుగను, యూనివర్శిటీ కళాశాల దళానికి చెందిన శ్రీ పి.సూర్యనారాయణ ఉత్తమ దర్శకుడుగను తీర్పు కర్తలు నిర్ణయించారు. శ్రీయుతులు తల్లాప్రగడ రామచంద్రరావు, కె. సన్యాసిరాజు, కె. లేఖాకాప్రసాద్, జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ చక్రధరరావు, శ్రీకాకుళంజిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కె. పున్నయ్య తీర్పు కర్తలుగా వ్యవహరించారు.

బహుమాన ప్రదాన సభకు తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. విశాఖజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పాగి సూర్యనారాయణరావు, శ్రీ చాగంటి నన్నయరాజు, శ్రీ కె. పున్నయ్య నాటకప్రయోజనాలను గురించి ప్రసంగించారు. శ్రీయుత మిగుణ ప్రతాపరెడ్డి బహుమాన ప్రదానం చేశారు. జిల్లా పౌర వ్యవహారాలశాఖ ఆఫీసరు శ్రీ విజయశర్మ ఎ.ఏ. గున్నేశ్వరరావు, పట్టేశ్వరరావు నాటక ప్రదర్శనల ఏర్పాట్లు నిర్వహించారు. జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కె. త్రయంబకం స్వాగతం చెప్పారు.

హిందీ విద్యా బోధన

ఈనెల 4 వ తేదీన కాకినాడ హిందీ ప్రేమీ మండలి సర్వసభ్య సమావేశం వార్షికోత్సవం జరిగాయి. సర్వసభ్య సమావేశానికి శ్రీ పైండా వెంకట నారా